teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 96 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 31 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడంపై ఇండియా కూటమి ఆందోళన

జైల్లోనే కేజ్రీవాల్ హత్యకు కుట్ర అంటూ ఆరోపణలు

జంతర్ మంతర్ వద్ద ఇండియా కూటమి ఆధ్వర్యంలో ర్యాలీ



.. వివరాలు 2లో

# కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్

## కేంద్ర ప్రభుత్వానికి జరిమానా విధించిన సుప్రీంకోర్టు


పెన్షన్ జాప్యంపై తీవ్ర అసహనం వ్యక్తం

### భారత సైన్య రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్ల పెన్షన్‌పై సంచలన నిర్ణయం



న్యూ ఢిల్లీ, జులై 30 (తీన్మార్ న్యూస్): పెన్షన్ జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి జరిమానా విధించింది. భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో

మిగతా 2 లో



## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియామకం

రాజ్‌భవన్‌లో నేడు పదవీ బాధ్యతల స్వీకరణ

.. వివరాలు 2లో



## ఐదున్నర గంటలకే హైదరాబాద్లో తొలి మెట్రో ట్రైన్

ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్ మెట్రో నిర్ణయం

.. వివరాలు 2లో



## జనవరి 31న రవీంద్రభారతిలో గద్దర్ జయంతి వేడుకలు

నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు

స్పందించని సినీ పరిశ్రమ పెద్దలు

నిరాశ వ్యక్తం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి

.. వివరాలు 2లో



దేశంలో అదనంగా ఏర్పాటుకానున్న

## 12 కొత్త ఎయిర్‌పోర్ట్స్

యూడిఏఎన్‌లో భాగంగా ప్రారంభిస్తామని కేంద్రం ప్రకటన

**దేశంలో అదనంగా 12 కొత్త ఎయిర్ పోర్టులను నిర్మిస్తుంది. యూడిఏఎన్ పథకంతో భాగంగా ఈ 8 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఎయిర్ పోర్టులు ప్రారంభిస్తామని కేంద్రం తెలిపింది. ఈ ఎయిర్ పోర్టుల అందుబాటులోకి వస్తే ప్రాంతీయ కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపింది.**

న్యూ ఢిల్లీ, జులై 30 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం దేశంలో మొత్తం 85 ఎయిర్ పోర్టులున్నాయి. వీటి ద్వారా 579 రూట్లలో విమానాలు నడుస్తున్నాయి. ఈ ఎయిర్ పోర్టుల్లో 13 హెలీ ప్యాడ్స్, 2 వాటర్ ఎయిరోడ్రోమ్స్ ఉన్నాయి. 2016 నుంచి ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్ పథకంలో భాగంగా నిర్వహిస్తున్నారు. దేశంలో కొత్త ఎయిర్ పోర్టుల ఏర్పాటుపై జూలై 29,2024న లోక్ సభలో లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు కేంద్రం పౌర విమానయాన శాఖ మంత్రి మురళీధర్ మోహల్. ఉడాన్ పథకాన్ని కొనసాగిస్తున్నట్లు, ఎప్పటికప్పుడు బిడ్డింగ్ ప్రక్రియను జరుపుతూ కొత్త ఎయిర్ పోర్టులు, రూట్లను తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న ఎయిర్ పోర్టులను కూడి ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. 2024లో


# విడుదలైన రెండో విడుత రుణమాఫీ నిధులు

**రూ.1.50 వేలలోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటన**

**6.4 లక్షల రైతులకు రూ. 6,190 కోట్లు జమ:సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, జులై 30 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ప్రాంగణంలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం మంగళవారం మధ్యాహ్నం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండో విడుత రుణమాఫీ నిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. రూ. లక్షా నుంచి

మిగతా 2 లో



## విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్

**ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్ రావు లోకూర్ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైకోర్టు సీజేగా ఆయన పని చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా జస్టిస్ లోకూర్ సేవలందించారు.**



హైదరాబాద్, జులై 30 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దెబ్బకు జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి తప్పుకున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో విద్యుత్ ఒప్పందాలపై ఏర్పాటు చేసిన కమిషన్ నుంచి తప్పుకుంటున్నట్టు సుప్రీంకోర్టుకు జస్టిస్ నరసింహా రెడ్డి లేఖ పంపారు. దీంతో ఆయన స్థానంలో మరొకరి నియామకానికి అత్యున్నత న్యాయస్థానం సమయం ఇచ్చింది. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే కొత్త జడ్జి నేతృత్వంలో కమిషన్ విచారణ కొనసాగించొచ్చని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ లోకూర్‌ను ప్రభుత్వం నియమించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్

మిగతా 2 లో



## గత ప్రభుత్వ సమాచారాన్ని తొలగించడం కుట్రపూరితం

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం

సమాచారాన్ని కాపాడాలని సీఎస్ ను కోరిన కేటీఆర్

హైదరాబాద్, జులై 30 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ సర్కారు గత ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని కుట్రపూరితంగా తొలగిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు చేపట్టి సమాచారాన్ని కాపాడాలని సీఎస్ శాంతికుమారిని కోరారు. ఈ అంశంపై గతంలో తాను బహిరంగ లేఖ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి ముఖ్యమైన సమాచారాన్ని తొలగించిందని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం

మిగతా 2 లో



## పొల్యూషన్ కంట్రోల్ కు టీజీఎస్ఆర్టీసీ ముందడుగు

1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ఆర్డర్

దశల వారీగా రోడ్డెక్కనున్న ఎలక్ట్రిక్ బస్సులు

.. వివరాలు 2లో

## అసెంబ్లీని ముట్టడించిన ఎంటీఎస్ ఉద్యోగులు

ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు

క్రమబద్ధీకరించాలంటూ డిమాండ్




హైదరాబాద్, జులై 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న దాదాపు 19 వేల మంది మినిమమ్ టైమ్ స్కేల్ (ఎంటీఎస్) ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీని ముట్టడించారు. రాష్ట్ర నలుమూలల

మిగతా 2 లో



## అన్ని రాష్ట్రాలు కేంద్రానికి సమానమే

రెండు రాష్ట్రాలకే అధిక నిధులంటున్న ప్రచారంలో నిజం లేదు

ఈ అంశంపై స్పందించిన కేంద్ర ఆర్థిక మంత్రి


న్యూ ఢిల్లీ, జులై 30 (తీన్మార్ న్యూస్): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కూడా తీవ్రంగా రియాక్ట్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ అంశంపై కేంద్ర

మిగతా 2 లో

## ఆరో రోజు అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యులకు కీలక సూచనలు

ఒక్కో సభ్యుడికి కేవలం 15 నిమిషాలే సమయం



తెలంగాణ బ్యూరో, జులై 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఆరో రోజు సభ ప్రారంభమైంది. ప్రస్తుతం బడ్జెట్ పద్దులపై చర్చ జరుగుతోంది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. కాగా, వ్యవసాయం, సహకార, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణం, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, పర్యాటక, క్రీడా శాఖల పద్దులపై చర్చిస్తున్నారు. అయితే సోమవారం చర్చించాల్సిన అంశాలు మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు జరిగాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యులకు కీలక సూచనలు

మిగతా 2 లో

# కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్



**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వం విఫలమైందని మండిపడింది. ఈ ప్రక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని ఫైర్ అవుతూ కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. పదవీవిరమణ పొందిన అధికారుల పింఛనుకు సంబంధించి నెలకొన్న సమస్యలపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. ఈ క్రమంలో ఏళ్లతరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సుప్రీంకోర్టు నవంబర్ 14 లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది.



# దేశంలో అదనంగా ఏర్పాటుకానున్న 12 కొత్త ఎయిర్ పోర్ట్స్

**మొదటి పేజీ తరువాయి**

కొత్తగా వచ్చే 12 ఎయిర్ పోర్టులను ఛత్తీస్ గఢ్ లోని అంబికాపూర్, మధ్యప్రదేశ్ లోని రేవా, దాతియా, మహారాష్ట్రలోని అమరావతి, సోలాపూర్, డామన్ డయ్యూలోని డామన్, హర్యానాలోని అంబాలా, యూపీలోని మొరదాబాద్, శహరాన్పూర్, తమినళనాడులోని వెల్లూర్, నైవేలీ, అండమాన్ నికోబార్ లోని శివపూర్, కార్ నికోబార్ లతో ప్రారంభించనున్నట్లు విమానయాన మంత్రి చెప్పారు. మరోవైపు ఆల్ రెడీ ఉన్న ఎయిర్‌పోర్టులను తీర్చి దిద్దేందుకు తొలి దశలో 4వేల 500 కోట్లు కేటాయించగా, రెండో దశలో రూ.1,000 కోట్లు కేటాయించారు.

# తెలంగాణ గర్నవర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియామకం

హైదరాబాద్, జులై 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గర్నవర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 5.03 గంటలకు ఆయన గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు రాజ్‌భవన్ పేర్కొంది. రెండురోజుల కిందట కేంద్ర ప్రభుత్వం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. 1957 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిష్ణుదేవ్ వర్మ జన్మించారు. అంతేకాదు గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన కాగా రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో 1990లో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.

# జనవరి 31న రవీంద్రభారతిలో గద్దర్ జయంతి వేడుకలు



తెలంగాణ బ్యూరో, జులై 30 (తీన్మార్ న్యూస్): ఈ ఏడాది జనవరి 31న రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించిన అధికారిక గద్దర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. నంది అవార్డుల స్థానంలో తెలంగాణ ప్రతిభకు గద్దర్ అవార్డులను ఇచ్చేందుకు పరిశ్రమ సూచనలు సలహాలు కావాలని కోరినా దానికి టాలీవుడ్ స్పందించలేదని సీఎం రేవంత్ నిరాశను వ్యక్తం చేసారు. ఈ ఏడాది జనవరిలో ప్రతిష్టాత్మకమైన నంది అవార్డులను గద్దర్ అవార్డులతో భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి మరోసారి ప్రకటించారు. ఈ కొత్త ప్రయత్నాన్ని ఎలా సమర్థవంతంగా అమలు చేయాలనే దానిపై అభిప్రాయాన్ని, సలహాలను అందించాలని తెలుగు చిత్ర పరిశ్రమను ఆయన కోరారు. దీనికోసం పిలుపునిచ్చినప్పటికీ, సినీ పరిశ్రమ మౌనంగా ఉండటంతో ముఖ్యమంత్రి ఆందోళనను వ్యక్తం చేసారు. తాను నిరాశ చెందానని అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో చేసిన సేవలను, విజయాలను గౌరవించే విధంగా గద్దర్ అవార్డులను ప్రకటించామని, అయితే పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం నిరుత్సాహకరమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# పొల్యూషన్ కంట్రోల్ కు టీజీఎస్ఆర్టీసీ ముందడుగు

హైదరాబాద్, జులై 30 (తీన్మార్ న్యూస్): పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు టీజీఎస్ఆర్టీసీ మరో ముందడుగు వేసింది. 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ఆర్డర్ చేసింది. దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయి. అలాగే ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించిన 13 చార్జింగ్ స్టేషన్లను, ఎలక్ట్రిక్ బస్సులను రేవంత్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్నారు. ఎలక్ట్రిక్ బస్సులు గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జిసిసి) మోడల్‌లో పనిచేస్తాయి. 1000 ఎలక్ట్రిక్ బస్సుల్లో 500 ఎలక్ట్రిక్ బస్సులు హైదరాబాద్ లో తిరగనున్నాయి. మిగతావి ఎలక్ట్రిక్ బస్సులు సూర్యాపేట, వరంగల్, నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్ వంటి అధిక ట్రాఫిక్ రూట్లలో నడుస్తాయి. హెచ్‌సీయూ, హయత్‌నగర్ వంటి డిపోలలోని డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేసి గతంలో ఉన్న వాటిని గ్రామీణ ప్రాంతాలకు కేటాయించనున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్, హెచ్‌సీయూ, హయత్‌నగర్-2, రాణిగంజ్, కూకట్‌పల్లి, బీహెచ్‌ఈఎల్, హైదరాబాద్-2, వరంగల్, సూర్యాపేట, కరీంనగర్-2, నిజామాబాద్ సహా పలు డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో స్టేషన్‌లో 20 నుంచి 25 ఛార్జింగ్ గన్‌లు ఉంటాయి. ఒకటి కంటే ఎక్కువ బస్సులు ఒకే సమయంలో ఛార్జ్ చేసుకోవచ్చు. ప్రస్తుతం టీజీఎస్ఆర్టీసీ ఎయిర్ పోర్ట్ రూట్లలో 49 పుష్పక్ బస్సులు, విజయవాడ, హైదరాబాద మధ్య 10 ఎలక్ట్రానిక్ బస్సులతో సహా మొత్తం 100 ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతోంది.

# విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్

**మొదటి పేజీ తరువాయి**


నర్సింహారెడ్డితో జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ కమిషన్ విచారణను సవాల్ చేస్తూ కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు జులై 16న ఉదయం విచారణ చేపట్టింది. ఇరుపక్షాల తరపున సీనియర్ న్యాయవాదులు సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ మనుసింఘ్వీ, సిద్ధార్థ్ లూథ్రా, కేసీఆర్ తరపున ముకుల్ రోహత్గీ వాదించారు.

# గత ప్రభుత్వ సమాచారాన్ని తొలగించడం కుట్రపూరితం

**మొదటి పేజీ తరువాయి**

తొలగించిన సమాచారమంతా తెలంగాణ చరిత్రలో అంతర్భాగమని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్ర, ముఖ్యమైన సమాచారమంతా భవిష్యత్తు తరాలకు అందిచేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

# విడుదలైన రెండో విడుత రుణమాఫీ నిధులు




**మొదటి పేజీ తరువాయి**

రూ. లక్షా యాభై వేల లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. రెండో విడతలో 6.4 లక్షల మంది రైతులకు రూ. 6,190 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. తొలి విడుతలో 11.34 లక్షల మంది రైతులకు రూ. 6,035 కోట్లు జమ చేశారు. రుణమాఫీ ద్వారా ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరినట్లు పేర్కొన్నారు. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ. 12,225 కోట్లను జమ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. రెండు విడతల్లో అత్యధికంగా నల్లగొండ జిల్లాకు రూ. 984.34 కోట్లు విడుదల చేశారు. ఈ రెండు విడతల్లో నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 1,37,430 మంది రైతులు లబ్ధి పొందారు. నల్లగొండ జిల్లా తర్వాత నాగర్‌కర్నూల్ జిల్లా నిలిచింది. రెండో స్థానంలో నిలిచిన నాగర్‌కర్నూల్ జిల్లాలో రెండు విడతల్లో 80,395 మంది రైతులు లబ్ధి పొందగా, రూ. 583.87 కోట్లు విడుదల చేశారు. మూడో స్థానంలో సంగారెడ్డి జిల్లా నిలిచింది. ఈ జిల్లాకు రూ. 563.99 కోట్ల నిధులు విడుదల చేయగా, 77,951 మంది లబ్ధి పొందినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. ములుగు జిల్లాలో 17,788 మంది రైతులకు రూ. 130.94 కోట్లు కేటాయించారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో రెండు విడతల్లో రూ. 15.56 కోట్లు విడుదల చేసి 2,799 మందికి లబ్ధి చేకూర్చారు. ఇక చివరి స్థానంలో నిలిచిన హైదరాబాద్ జిల్లాలో కేవలం ఏడుగురు రైతులు మాత్రమే లబ్ధి పొందారు. తొలి విడతలో ముగ్గురు, రెండో విడతలో నలుగురు రైతులకు లబ్ధి చేకూరింది.

# పదోన్నతి పొందిన 30వేల ఉపాధ్యాయులతో సీఎం సమావేశం

## ఆగస్టు 2న సమావేశ ఏర్పాట్లకు ఆదేశాలు

హైదరాబాద్, జులై 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన 30 వేల మంది ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 2న సమావేశమవుతారని సీఎస్ శాంతికుమారి చెప్పారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయులతో నిర్వహించే సమావేశ ఏర్పాట్లపై ఆమె సోమవారం ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీజీపీ జితేందర్, ఎస్సీ డెవలప్‌మెంట్‌శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఐదున్నర గంటలకే హైదరాబాద్లో తొలి మెట్రో ట్రైన్



హైదరాబాద్, జులై 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో మరో ఫెసిలిటీ తీసుకొస్తోంది. ఉదయం ఐదున్నర గంటలకే తొలి ట్రైన్ నడపాలని నిర్ణయించారు. రోజురోజుకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్లో ఉండే వాళ్లకు మెట్రో ట్రైన్ వరంలా మారింది. ఒక చివరి నుంచి మరో చివరకు వెళ్లాలంటే గంటల కొద్ది సమయం వృథా అయ్యేది. అదే మెట్రో వచ్చాక ఆ సమయం గంటకు తగ్గిపోయింది. ఉదయం ఆరు గంటలకు ప్రతి కారిడార్ నుంచి తొలి ట్రైన్ బయల్దేరుతుంది. ఇకపై దాన్ని మరింత ముందుకు తీసుకొచ్చింది మెట్రో యాజమాన్యం. ప్రతి రోజు ఉదయం 5.30కి ఇకపై మొదటి మెట్రో బయల్దేరనుంది. ఇప్పటికే దీనిపై ట్రయల్‌రన్ నిర్వహించిన అధికారులు ప్రతి రోజూ నడపాలని నిర్ణయించారు. రోజురోజుకు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న వేళ మెట్రో యాజమాన్యం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. శుక్రవారాల్లో నిర్వహించిన ట్రయల్ రన్కు మంచి స్పందన రావడంతో ఇకపై రోజూ ఐదున్నరకే నడపాలని నిర్ణయించారు. ఐటీ, మీడియాకు చెందిన వారంతా ఉదయాన్నే ఆఫీసులకు వెళ్లాల్సి ఉంటుంది. వారందరూ వేర్వేరు రవాణా మార్గాల్లో ఆఫీసులకు చేరుకుంటున్నారు. వర్షాల సమయంలో వీళ్లంతా ఇబ్బంది పడుతున్నారు. వారితోపాటు వేర్వేరు ప్రాంతాల నుంచి ఉదయాన్నే వచ్చే ప్రయాణికుల కోసం కూడా ఉదయం ఐదున్నరకే ట్రైన్ నడపాలని నిర్ణయించామన్నారు అధికారులు. ఉదయం ఐదున్నర నుంచి మెట్రో నడపాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని అధికారులు చెప్పారు. అయితే అందుకు తగ్గ రద్దీ ఉంటుందా లేదా అనేది అనుమానంగా ఉండేదని తెలిపారు. అయితే ప్రతి శుక్రవారం ఉదయం ఐదున్నరకు నడిపే ట్రైన్కు మంచి ఆదరణ ఉండటంతో రోజూ ఐదున్నర గంటలకు మొదటి మెట్రో ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. ఉదయం ఐదున్నరకు ఇకపై మూడు కారిడార్ల నుంచి తొలి మెట్రో ట్రైన్ బయల్దేరుతుందని పేర్కొన్నారు.

# ఆరో రోజు అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ

**మొదటి పేజీ తరువాయి**

చేశారు. సోమవారం జరిగిన మాదిరిగా సుదీర్ఘ ప్రసంగాలు చేయకూడదని సభ్యులకు సూచించారు. ఈ మేరకు ఒక్కో సభ్యుడికి కేవలం 15 నిమిషాల సమయం కేటాయించారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయవద్దని సబ్జెక్టుపైనే మాట్లాడాలని చెప్పారు. అయితే సోమవారం విద్యుత్ అంశంపై వాడీవేడిగా చర్చించిన సంగతి తెలిసిందే. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయం మొదలైంది. ఈ సమావేశంలో 19 అంశాలపై చర్చించనున్నారు. అయితే ప్రధానంగా ఇరిగేషన్, సివిల్ సప్లైపై వాడీవేడిగా చర్చిస్తున్నారు. అలాగు 1.5లక్షల రుణాల వరకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయనుంది. రెండో విడతలో 7 లక్షలమంది రైతులకు రూ.6,100కోట్లను జమ చేయనుంది. మధ్యాహ్నం 1వరకు అసెంబ్లీ ఆవరణలో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని నిధులు విడుదల చేయనున్నారు.

# అన్ని రాష్ట్రాలు కేంద్రానికి సమానమే

**మొదటి పేజీ తరువాయి**



ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. కేంద్ర బడ్జెట్‌లో రెండు రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించారని చేస్తోన్న ప్రచారంలో నిజం లేదని కొట్టిపారేశారు. అన్ని రాష్ట్రాలు కేంద్రానికి సమానమే అన్నారు. ఒక బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి వరుసగా మూడుసార్లు ప్రధాని కావడాన్ని కొందరు జీర్ణించుకోలేక ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మోటుమర్రి - విష్ణుపురం సెక్షన్లలో రైల్వే డబ్లింగ్ పనులకు నిధులు కేటాయించామని తెలిపారు. భద్రాచలం, డోర్నకల్ సెక్షన్లలో రూ.770 కోట్లతో రైల్వే ప్రాజెక్టులకు నిధులు, మొత్తంగా ఏపీ, తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు రూ.1596 కోట్లు కేటాయించినట్లు గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణ-మహారాష్ట్రలో రూ.4686 కోట్లతో రైల్వే ప్రాజెక్టులకు నిధులు వెచ్చించామని అన్నారు. బడ్జెట్‌లో అసలు ఏ రాష్ట్రానికి కూడా వంచన జరుగలేదని తెలిపారు. కేరళలో జాతీయ రహదారుల ప్రాజెక్టులకు రూ.9,667 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

# అసెంబ్లీని ముట్టడించిన ఎంటీఎస్ ఉద్యోగులు

**మొదటి పేజీ తరువాయి**

నుంచి వచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారిని పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు తక్షణమే మినిమం టైం స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు వరంగల్ వేదికగా తమకు న్యాయం చేస్తామని, బేసిక్ పే అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఇంతవరకు హామీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మల్లేశం మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసే దాకా ప్రభుత్వంపై నిరసన తెలుపుతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ వైఖరిని ఎక్కడికక్కడ ఎండగడుతామని స్పష్టం చేశారు.

# అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడంపై ఇండియా కూటమి ఆందోళన

న్యూ ఢిల్లీ, జులై 30 (తీన్మార్ న్యూస్): జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడంపై ఇండియా కూటమి ఆందోళన వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇండియా కూటమి ర్యాలీలో ప్రధాన భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ, జార[illegible]ండ్ ముక్తి మోర్చా, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శివసేన(యూ), ఎన్సీపీ-ఎస్పీ, ఇంకా ఇతర ప్రతిపక్ష పార్టీలు పాల్గొంన్నాయి. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సోమవారం ప్రకటించారు. జైల్లో ఉన్న కేజ్రీవాల్‌ను హత్య చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని, జూన్ 3 నుంచి జూలై 7 మధ్య కేజ్రీవాల్ షుగర్ లెవల్స్ 34 సార్లు పడిపోయినట్టు మెడికల్ రిపోర్టులు చెబుతున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపణలు చేస్తోంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సృజనాత్మక చదువువైపు

ఆలోచన, అవగాహన, ఆచరణ ఈ మూడింటికీ అవినాభావ సంబంధం ఉంది. చిన్నారుల్లో ఏదైనా ఆలోచన మొలకెత్తితే, అది ఆచరణ రూపం దాల్చాలంటే వాళ్ల స్థాయిలో బోధన జరుగాలి. సాధారణంగా బొమ్మల రూపంలో చెబితే సులువుగా వారి బుర్రకెక్కుతుంది. బోధించే వివిధ పాఠ్యాంశాల నుంచి పిల్లలు ఏం నేర్చుకుంటున్నారని గమనించాలి. వాళ్ల సామర్థ్యం ఏపాటిది అనే విషయాన్ని బోధకులు అంచనా వేయాలి. ఇందుకు భిన్నంగా విద్యా బోధన జరుగుతుండటంతో చాలా మంది పిల్లలు తమ మాతృభాషలో ఉన్న వచనాన్ని చదవలేకపోతున్నారు. వాస్తవానికి మాతృభాషలో ఉన్న వాక్యాలను చదువగలిగే సామర్థ్యం వారికి ఎనిమిదేళ్లు నిండేసరికి రావాలి. 57 శాతం బాలబాలికలు ప్రాథమిక అంకగణితంలో లెక్క కూడా పరిష్కరించలేకపోతున్నారు. ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటున్న వారు కూడా సరళమైన ఇంగ్లీషు వాక్యాలను సులువుగా పలుకలేకపోతున్నారు. ఇది పిల్లల సామర్థ్యలోపమా? ఉపాధ్యాయుల బోధన లోపామా? దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఎనిమిదవ దశాబ్దంలో ఉన్నా విద్యా పరిస్థితి ఇది. విద్యాహక్కును ప్రకటించుకున్నాక కూడా నాసిరకం విద్యా బోధన తరం తర్వాత తరం పాఠశాలల ప్రాంగణాల్లో గూడుకట్టుకున్నాయి. ప్రజ్ఞాపాటవాలను పెంచి, వివేకవంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో, బోధన అభ్యసన ఫలితాలను బలోపేతం చేసే దిశగా 'స్ట్రెంతెనింగ్ టీచింగ్ లెర్నింగ్ అండ్ రిజల్ట్స్ ఫర్ స్టేట్స్‌స్టార్స్' అనే ప్రాజెక్టును జాతీయ విద్యా విధానంలో భాగంగా రూపుదిద్దుకుంది. భారతీయ మూలాలను గుర్తెరిగి, ప్రపంచీకరణను అనుసంధానం చేస్తూ మానవ విలువలు, వ్యక్తిత్వ వికాసం, ఉత్తమ పౌరుడి లక్షణాలు అలవర్చేలా ప్రాథమిక విద్యకు రూపకల్పన చేసింది కేంద్ర ప్రభుత్వం. విద్యార్థులపై మార్కుల వొత్తిడిలేని విద్యాబోధన చేయడం దీని ప్రధాన ఉద్దేశం. మానసిక వొత్తిడితగ్గించి ఆనందకర బోధన పద్ధతులపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలి. తరగతికి బందీ అయి సృజనాత్మక, విమర్శనాత్మక అభ్యాసనాన్ని కోల్పోకుండా చూడాలి. శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించేలా ఆటలు, వ్యాయామంపై దృష్టి సారించాలి. సృజనాత్మకత, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, అభ్యసనను పరిశ్రమలకు అనుసంధానం చేయడం, వృత్తి విద్య విస్తరించడం దిశగా బోధన సాగాలని దేశవ్యాప్తంగా వివిధ వర్గాల నుంచి పదిహేను లక్షలకు పైగా సూచనలు అందాయి. వీటికి అనుగుణంగా గుణాత్మక విద్య లక్ష్యంగా విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దడానికి పలురాష్ట్రాలు ప్రయత్నాలు ప్రారంభించాయి. బ్రిటన్, అమెరికా, నెదర్లాండ్స్, స్వీడన్, డెన్మార్క్ తదితర దేశాలు అత్యాధునిక సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకొని పాఠశాలల్లో మేలిమి విద్యను అందిస్తున్న తీరులో విద్యకు పాదు వేసుకుంటున్నారు. అయితే, దేశీయంగా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక కునారిల్లుతున్నాయి. పిల్లలకుండవలసిన ఆహ్లాదకర వాతావరణ చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. అమ్మ వొడిని వీడి బడిలోకి అడుగిడటానికి పిల్లలు చేసే మారాం అంతా ఇంతా కాదు. బడిలోకి వేసిన ప్రతి అడుగు జ్ఞానసముపార్జన కోసమని తెలియక, కమ్మనైన అమ్మ వొడిని కాదని కొత్త లోకంలోకి అయిష్టంగానే అడుగుపెడతారు. ఇంట్లో ఉండే ఆటబొమ్మలు ఇక్కడ కనిపిస్తున్నా తన సహజ స్వేచ్ఛ కోల్పోయానని లోలోన మథనపడుతుంటారు. సాటి పిల్లలను తేరిపార చూస్తూ దిగులు దిగులుగా సమయాన్ని కరిగిస్తుంటారు. బడిఅలవాటు అయ్యేవరకూ, తోటి పిల్లలతో మచ్చిక జరిగేవరకూ 'బడికి వెళ్లనని' మారాం చేస్తూఉంటారు. అక్కడి వాతావరణం నచ్చే వరకూ పిల్లలకు అదో బందీఖానాలాగే ఉంటుం ది. పెరిగి పెద్దవుతూ ప్రాథమిక విద్యలోకి అడుగిడగానే పిల్లలకు మరో లోకం కానవస్తుంది. వీపు మీద పుస్తకాల బరువు పెరగడం, పుస్తకాల్లోని విజ్ఞానం బుర్రలోకి ఎక్కించడానికి వారు పడే తంటాలు అలవికానివి. అయితే ఏ దశలో ఎంత జ్ఞానాన్ని విద్యార్థులకు అందజేయాలన్న అంశం, అందుకుగల మార్గాలను నిర్దేశించడానికి పార్లమెంట్‌లో అనేకమార్లు చర్చ జరిగింది. పిల్లల లేత మనస్సు నొప్పించకుండా విజ్ఞానాన్ని వారి బుర్రలోకి ఎలా నిక్షిప్తం చేయాలన్న విషయంపై ప్రభుత్వం పలు కమిటీల ద్వారా నివేదికలు తెప్పించుకున్నప్పటికీ ఆచరణలో పెట్టలేకపోయింది. 'భారం లేకుండా విద్యార్థులు నేర్చుకోవడం' పద్ధతి అమలు కాలేదు. 2010లో కేంద్రీయ విద్యాలయ సంఘటన్ దేశంలో 891 పాఠశాలల్లో సంచుల బరువు లేకుండా అమలు జరిపింది. అయినప్పటికీ ఆచరణ సాధ్యం కాలేదు. జీవితానికి అక్కరకు రాని చదువులు ఇప్పుడు సమాజానికి పెద్ద తలనొప్పిగా మారింది. పాఠాలను బట్టీ పెట్టడం, తిరిగి వాటిని అప్పజెప్పడం, పరీక్షల్లో అవే పాఠాలు వారిచేత రాయించే రొడ్డకొట్టుడు విధానాలు అమలు జరుగుతుండటం విద్యార్థుల్లో కొత్త వెలుగును అందించలేక పోతోంది. దీంతో సొంతంగా ఆలోచించే బుద్ధిజీవుల సంఖ్య తగ్గిపోతోంది. వొత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావడమనేది విద్యార్థుల ముందు పెద్ద ప్రశ్నగా తలెత్తింది. పాఠాలను సంపూర్ణంగా అవగాహన చేసుకోవడం, పరీక్షల్లో మంచి మార్కులు పొందడం. ఈ రెండూ వేర్వేరు అంశాలు. పరీక్షల్లో అత్యధిక మార్కులు సంపాదించడమే లక్ష్యంగా పిల్లలపై వొత్తిడి తెస్తే వారి మానసిక వికాసం దెబ్బతింటుంది. అవగాహన కొరవడుతుంది. ఇదే మన సమాజంలో జరుగుతోంది. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టంతా మార్కుల చుట్టే తిరుగుతోంది. సహజ సిద్ధమైన పద్ధతిలో, తమకు అనుకూలమైన వాతావరణంలో పాఠ్యాంశాలను అవగాహన ఏర్పడటం ఒక ఎత్తయితే, అభిరుచులకు అనుగుణమైన అంశాలను ఎంపిక చేసుకోవడం మరో ఎత్తు. వీటిని సమన్వయపరిచి సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేసే విద్యా విధానాన్ని అమలుపరచడం ఉపాధ్యాకుల సామాజిక బాధ్యతగా గుర్తించాలి. నిత్య జీవన పథంలో అవసరపడే విజ్ఞానం, వినోదం, నైపుణ్యాలను సమకూర్చుకోవడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలి. తరగతి గదుల్లో హాజరు నిక్కచ్చి కొలబద్ధలుగా కాకుండా, వారిలో కొత్త ఆలోచనలు మొలిచేలా పాఠాల బోధన ఉండాలి.

# రెండో విడత రుణమాఫీకి 1లక్ష యాభై వేల విడుదల

## సైదులు యాదవ్ అగ్రికల్చర్ ఆఫీసర్ పెద్దమందడి



వనపర్తి నియోజకవర్గం, జూలై 30 (తీన్మార్ న్యూస్): పంట రుణాల మాఫీ విషయంలో, రేషన్ కార్డు నిబంధన పై సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఇప్పటికే స్పష్టమైన హామీ, ఇదివరకే ఇచ్చారని పెద్దమందడి అగ్రికల్చర్ ఆఫీసర్ (ఎంఏఓ) బి.సైదులు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఏఓ బి.సైదులు యాదవ్ మాట్లాడుతూ లక్షన్నర రూ లోపు పంట రుణాలను మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ మంగళవారం విడుదల చేసింది అని ఎం ఏ ఓ తెలిపారు. రెండో విడతలో పెద్దమందడి మండల పరిధిలో 1.592 మంది రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని, రైతులకు రెండో విడతగా, రైతుల క్రాప్ లోన్ అకౌంట్లో జమా చెయ్యనుంది అని పెద్దమందడి అగ్రికల్చర్ ఆఫీసర్ (ఎంఏఓ) తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నా రైతు రుణమాఫీ ద్వారా అమలు అయ్యో రుణమాఫీ గైడ్ లెన్స్ ప్రకారం, రైతలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, నేరుగా రైతులకు అకౌంట్ లో వెయ్యడానికి బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏర్పాట్లు చేశారని ఎం ఏ ఓ అన్నారు. మొదటి విడత రుణమాఫీలో 2.453 మంది రైతులకు రుణమాఫీకి లబ్ధి పొందారు అన్నారు. రెండో విడత రైతుల రుణమాఫీలో పెద్దమందడి మండల పరిధిలో, 1.592 మంది రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని, లిస్ట్ లో పేరు లేని వాళ్ళు వెంటనే మీ గ్రామ ఏఈఓను సంప్రదించి, ఆధార్ కార్డు, భూమికి సంబంధించిన పాస్ బుక్కు, సంబంధించిన పత్రాలు తీసుకొని రెన్యువల్ కోసం సంబంధిత ఖాతాదారునికి బ్యాంకు అకౌంట్ ఉన్న బ్యాంకులో సంప్రదించవలసి ఉంటుందని ఎం ఏ ఓ చెప్పారు. ప్రతి గ్రామానికి సంబంధించిన రైతు రుణమాఫీ విషయంలో, 30 రోజుల వరకు వ్యవసాయ శాఖ అధికారులు (ఏఈఓ) అందుబాటులో ఉండి, లిస్టులో ఉన్న రైతు రుణమాఫీ రైతులకు అందేలా చూడాలన్నారు. ఇప్పటికే ఈ నెల 18 న రూ, లక్ష వరకు ఉన్న రైతు రుణమాఫీలను, చేసిన సర్కార్, మంగళ వారం 30న, రెండో విడతగా లక్ష న్నర వరకు మాఫీ చేయుటకు ఫైనాన్స్ శాఖ, నిధులను విడుదల చేసిందని, నేడు అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు లాంఛనంగా ప్రారంభించారని ఎంఏఓ గుర్తు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు,రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న ప్రతి గ్రామాన ఏఈఓ లను సంప్రదించి వారి సలహా, సూచనలు పాటించాలని ఎటువంటి సమస్యలు లేకుండా సామరస్యంగా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రేషన్ కార్డు లేని వారికి కూడా రైతు రుణమాఫీ వర్తిస్తుందని, రుణమాఫీ వర్తింప చేయడంలో, గతంలో రైతులు ఇతరత్రా పథకాల చేత పొందిన రుణాలకు ఎటువంటి సంబంధం లేదని, కేవలం వ్యవసాయ శాఖకు సంబంధించిన రుణాలకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని, పెద్దమందడి మండల పరిధిలో అన్ని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిసం. సైదులు యాదవ్, అగ్రికల్చర్ ఆఫీసర్ (ఎంఏఓ) పెద్దమందడి ఒక ప్రకటనలో తెలిపారు.

# తీన్మార్ దినపత్రిక కథనానికి స్పందించిన దయానంద్

## బిసి బాలుర వసతి గృహాని సందర్శించిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్





శిథిలావస్థలో ఉన్న బిసి బాలుర వసతి గృహం

వనపర్తి నియోజకవర్గం, జూలై 30 (తీన్మార్ న్యూస్ ): వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పెద్దమందడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాని సందర్శించారు. తీన్మార్ పత్రిక మాధ్యమంలో పెద్దమందడి బిసి బాలుర వసతి గృహం సమస్యను చూసానని, అందుకే బాలుర వసతి గృహాని స్వయంగా సందర్శిస్తున్నాని తెలిపారు. ఈ సందర్భంగా కాంటెస్టడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ బిసి బాలుర వసతి గృహం పూర్తిగా శిదిలావస్థకు చేరిందని, భవనం పెచ్చులు ఊడి పడుతున్నా విద్యార్థులను ఇందులో ఉంచడం ఏంటని ప్రశ్నించారు. హాస్టల్ వార్డెన్ టీ. కుమారస్వామీ తన సొంత నిధులతో మైనర్ రిపేర్ లను చేయిస్తున్నామని తెలిపారు. బి.సి సంక్షేమ వసతి గృహాలకు ఆర్థిక బడ్జెట్ కొరత ఉందని వెంటనే ప్రత్యేక బడ్జెట్ ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలి. నూతన వసతి గృహం వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. నేడు తల్లిదండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో సంక్షేమ వసతి గృహాలకు విద్యార్థులను పంపిస్తున్నారు. వారు అందరూ మన ఇంటి పిల్లలే కనుక వెంటనే అధికారులు, నాయకులు స్పందించి విద్యార్థుల సమస్యలను తీర్చాలని కోరారు.

# లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి

## మండల బీజేపీ మహిళ మోర్చ అధ్యక్షురాలు అశ్విని రాధ



వనపర్తి నియోజకవర్గం, జూలై 30 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు తప్ప. కూలీలతో పాటు అందరు అర్హులే. తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి. ఏడాదికి రూ.22 మాత్రమే.
5 సం.రాలు ఒకేసారి చెల్లించాలి. కేవలం 110 రూ. మాత్రమే.
అవగాహన పెంచుకుందాం.
అందరికీ చేరేలా చేయండన్నారు అశ్విని రాధ.

### లేబర్ ఇన్సూరెన్స్ వివరాలు:

1)18 నుండి 55 years ఉన్న స్త్రీ, పురుషులు అర్హులు.
2) ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన ఇందులో చేరవచ్చు.
3) రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ జత చేయాలి.
4) బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి.

### ప్రయోజనాలు:

5) పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000 ఇన్సూరెన్స్.
6) అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ.6,00000
7) ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000 రూ
8) ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000 రూ. చొప్పున వచ్చే అవకాశం ఉంది.
9) 1 ఇయర్ పాలసీ పొందిన తరువాత లబ్దిదారునికి ప్రమాదం జరిగి 50శాతం వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు, అదే 100శాతం ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది.

ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110 రూ. చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు. అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22 రూ. అన్నమాట వెంటనే మీరు, మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులందరిని చేర్పించండి. ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి.కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని (లేబర్ ఆఫీసర్) ఎంపీడీఓ, తహసీల్దార్ లను సంప్రదించండి. చివరగా ఒక్క మాట ఈ పథకంలోకి చాలా మంది కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు. అది కానే కాదు. తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే. మీ అందరికీ విన్నపము జోక్స్, కార్టూన్లు పంపే బదులు ఈ మెస్సేజ్ పంపితే జనం అందరూ తెలుసుకుంటారు. మీకు ఎన్ని గ్రూప్స్ ఉన్నాయె వాటన్నిటికీ సెండ్ చేయండి, ఈ మెస్సేజ్ ని కనీసం 3 గ్రూప్స్ కు పంపించండి. ఎందుకంటే చాలా మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. 50 నుండి 60 సం లోపు చనిపోతున్నారని పత్రిక సమావేశం తెలిపారు.

# తప్పుడు ఐటీ రిటర్న్స్ సమర్పిస్తే చర్యలు తప్పవు

## హేచ్చరించిన కమాండెంట్ బి.రామ్ ప్రకాష్



మామునూర్, జులై 30 (తీన్మార్ న్యూస్): ఈ మధ్యకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉద్యోగులు తప్పుడు మినహాయింపులు మరియు డిడక్షన్స్ చూపిస్తూ రావాల్సిన దానికన్నా అధిక మొత్తంలో రిఫండ్స్ క్లెయిమ్ చేస్తున్న విషయం ఆదాయం పన్ను విభాగం దర్యాప్తు లో తేలింది. ఈ సందర్భంగా ప్రధాన కమిషనర్ హైదరాబాద్ -1 వారి ఆదేశాల మేరకు శ్రీ తేజావత్ వెంకన్న ఐఆర్ఎస్ కమిషనర్ రేంజ్ - 3 మరియు నాలుగో బెటాలియన్ కమాండెంట్ బి. రామ్ ప్రకాష్ పర్యావక్షణలో నాలుగో బెటాలియన్ మామునూరు క్యాంపు నందు ఆదాయపన్ను విభాగం అధికారి సి. మహేందర్ బాబు బెటాలియన్ లోని అధికారులకు మరియు సిబ్బందికి ఆదాయ పన్నుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ తప్పుడు మినహాయింపులు మరియు డిడక్షన్స్ సమర్పించవద్దని ఒకవేళ సమర్పించినట్లయితే వారిపై ఆదాయ పన్ను చట్టంలోని వివిధ సెక్షన్ల కింద పెనాల్టీ మరియు ప్రాసిక్యూషన్ వంటి చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఆఫీసర్స్, సిబ్బంది మరియు మినిస్ట్రీయల్ స్టాప్ మొత్తం 50 మంది పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# బ్రిలియంట్ పాఠశాలలో ఈటెక్నో విజేతలకు ప్రతిభా పురస్కారాలు




వనపర్తి నియోజకవర్గం, జూలై 30 (తీన్మార్ న్యూస్): వనపర్తి బ్రిలియంట్ పాఠశాలలో ఈ టెక్నో విజేతలకు ప్రతిభా పురస్కారాలను మంగళవారం హైదరాబాద్ బ్రిలియంట్ విద్యాసంస్థల అధికార ప్రతినిది రవీందర్ రావుల అందజేశారు. ముందుగా వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటి నీరు పోశారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు ఇప్పటి నుండే పెంపొందించుకోవాలని భవిష్యత్ లో పురస్కారాలు, అవార్డులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్రిలియంట్ పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ని దయానంద్ ముదిరాజ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.


# ఆశాల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నా



## – బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, జులై 30 (తీన్మార్ న్యూస్): ఆశ వర్కర్లు తమ న్యాయమైన హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలపడానికి సిద్ధమవుతుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మహిళలు అని కూడా చూడకుండా అర్థరాత్రి ఇండ్లలోకి వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్ లకి తీసుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు. సమస్యలపై ఎవరు రోడ్డుమీదికి రాకుండానే మా ప్రభుత్వం వస్తే ప్రజా పాలన ప్రజల వద్దకే వస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ఆచరణలో వ్యవహరిస్తుందని ఆశ వర్కర్లచే పారితోషికం లేనటువంటి పనులను అనేక చేపిస్తూ ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని పని ఒత్తిడి పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పరిష్కారం చేసేది పోయి ప్రశ్నించే వారిని అరెస్టులు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పద్ధతి మార్చుకోకుంటే ప్రజలు బుద్ధి చెప్పుతారని అన్నారు.

# ఎస్సై నరేందర్ ఆధ్వర్యంలో సెల్ ఫోన్ అప్పగింత




## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ

ఆత్మకూర్, జులై 30 (తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామానికి చెందిన గిరిధర్ చారి గత నెల జూన్ 21 వ తేదీన మూలమల్ల గ్రామం నుంచి ఆత్మకూరు కి బైక్ పై వెళ్తుండగా తన మొబైల్ ఫోన్ పడిపోయింది. వెంటనే స్థానిక ఆత్మకూర్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్ లో అప్లై చేయగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధ్యతని ఫోన్ ని మంగళవారం ఆత్మకూర్ పోలీసులు ట్రస్ట్ చేసి రికవరీ చేసి బాధితునికి ఎస్సై నరేందర్ మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ ని ఎవరైనా దొంగలించినా లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ను https://www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సి ఐ ఆర్ నూతన అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్ఐ హరిప్రసాద్



పెబ్బేరు, జూలై 30 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను మంగళవారం బాధితులకు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అందజేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాదాపు కొన్ని రోజుల క్రితం వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా వారి మొబైల్ ఫోన్ ను గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా సెల్ పోన్ పోగొట్టుకున్నట్లయితే వివరాలను సీఈఐఅర్ ఫోర్టల్ నమోదు చేస్తే ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందించాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కోరారు. మొబైల్ తిరిగి తమ చేతికి వచ్చినందుకు సిఈఐఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిందని తిరిగి మొబైల్ ను ఎస్ఐ చేతుల మీదుగా తీసుకోవడంతో వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం

**- ఇందిరమ్మ చెరువు కబ్జా చేస్తే ఇబ్బందుల్లోకే ఆక్రమార్కులు**

**- బఫర్ జోన్లో ఆక్రమ నిర్మాణాలు సహించరాని నేరం**

**- ప్రభుత్వ భూముల జోలికి వెలితే పీడీయాక్ట్ కేసులు పెడతాం**

**- కాప్రా తహాశీల్దార్ సుచరితా హెచ్చరిక**




జవహర్ నగర్, జులై 30 (తీన్మార్ ప్రతినిధి): ప్రభుత్వ భూముల్లో ఆక్రమ నిర్మాణాలు ఊపేక్షించబోమని, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహాశీల్దార్ సుచరితా హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని అంబేద్కర్నగర్ ఇందిరమ్మ చెరువు శిఖంను మట్టితో నింపుతూ ఆక్రమణకు గురిచేస్తున్నారనే సమాచారంతో మంగళవారం కాప్రా తహాశీల్దార్ సుచరితా సిబ్బంధితో కలిసి ఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ సుచరితా మాట్లాడుతూ ప్రభుత్వ భూములకు కంచెలు ఏర్పాటు చేసి రక్షిస్తున్నామని, కోర్టు పరిధిలో ఉన్నవాటిని పరిష్కరమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కబ్జాదారులు సర్కారు భూములను ఆక్రమించి పేద ప్రజలకు నోటరీలు చేసి లక్షల్లో అమ్ముతూ ప్రభుత్వ స్థలాలు కొల్లగొట్టాలని చూస్తున్న వారిని వదిలిపెట్టబోమని, పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. కార్పొరేషన్లో ఇప్పటికే 20మంది కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు. అంబేద్కర్ నగర్ ఇందిరమ్మ చెరువును కబ్జా చేయాలని చూస్తున్న ఆక్రమార్కులను వదిలేదేలేదని, చెరువుకు హద్దులు వేసి రక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సిబ్బంది కాశీరాం, రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు

**- రుణమాఫీ అయిన రైతులందరికీ వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలి**

**- కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్**





ఆత్మకూరు, జులై 30 (తీన్మార్ న్యూస్): దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్ష రూపాయలు రుణమాఫీ చేసే రైతుల జీవితాల్లో వెలుగులను తీసుకువచ్చారని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి కల్లుగీత కార్మిక డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరులోని ఎస్బిఐ డిసిసిబి బ్యాంకులను ఆయన సందర్శించి మేనేజర్లతో సమావేశం అయ్యారు. రుణమాఫీ అయిన రైతులందరికీ వెంటనే కొత్త రుణాలు ఇచ్చి రైతులకు అండగా నిలవాలని కోరారు. బ్యాంకుల్లో రుణాల మాఫీ అయిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ప్రతినిత్యం ఆరోపణలు వినిపిస్తున్నాయని అ సహన వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని రుణాలు మాఫీ రైతులందరికీ వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకుల మేనేజర్లు మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాలవల్ల రుణాల మాఫీ విషయంలో కొద్దిగా ఆలస్యం జరుగుతుందని రైతులందరికీ రుణాలు ఇస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూరు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి గంగాధర్ గౌడ్, పార్టీ నాయకులు అక్షర నాగేష్, వెంకటేష్, నాగరాజు, సతీష్, సుదర్శన్ శెట్టి, మచ్చందర్ గౌడ్, ప్రతాపరెడ్డి, మోట్లంపల్లి నాగన్న, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన

**అంగన్వాడీలు, దవాఖానాల ఆకస్మిక తనిఖీ**

**జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణారెడ్డి**



జవహర్ నగర్, జులై 30( తీన్మార్ ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన అందుతుందనీ, కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా విద్యార్థులకు డిజిటల్ పాఠాలు అందిస్తున్నామని జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం జవహర్నగర్ కార్పొరేషన్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, దవాఖానాలను జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదనీ హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నైపుణ్యతతో కూడిన విద్యనందిస్తూ, పౌష్టికాహారం అందజేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు సంబవించే ప్రమాదం ఉందనీ, డాక్టర్లు మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, దవాఖానా సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం

**పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల: విద్యార్థుల పట్ల బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన విద్యార్థి మృతి చెందిన ఘటనపై ఆయన విద్యార్థులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అస్వస్థతపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. జరిగిన ఘటనపై పూర్తి నివేదికను వెంటనే సమర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని తరగతి గదులకు కిటికీలు లేకపోవడం, పారిశుద్యం సరిగా లేక పోవడం మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన ఘటనపై విచారణ చేసి, ఆరోపణలు ఎదుర్కొంటున్న గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు... కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు

**రుణమాఫీపై ఫిర్యాదుల పరిష్కారానికి 9 మండలల్లో గ్రీవెన్స్ సెల్స్**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




ములుగు, జులై 30 (తీన్మార్ న్యూస్): లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 19 వేల 644 మంది రైతులకు 137 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 12 వేల 906 రైతులలో దాదాపు 99 % మేర రుణాలు ఖాతాల్లో జామచేయడం జరిగింది. ఇప్పటి వరకు 11 కోట్లను రెన్యువల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 6738 రైతులకు 67 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, డి సి ఓ సర్దార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సి ఈ ఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అడిగిన వెంటనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**ఇచ్చిన మాట నెరవేర్చిన యువనేత ధనసరి సూర్య**




మంగపేట, జులై 30 (తీన్మార్ న్యూస్): మంగపేట మండల రమణక్కపేట గ్రామంలో గతంలో పరామర్శకు వచ్చిన సందర్భంగా జ్వరాలతో, అనారోగ్య సమస్యలతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య దృష్టికి తీసుకెళ్లాగా సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్ లు శ్రీకాంత్ రెడ్డి (ఎండీ), డాక్టర్ యమున, అన్వేష్ లచే మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మంగపేట టీవీఆర్ సూరి విచ్చేసీ ఈ కార్యక్రమం ప్రారంభించారు. సుమారుగా 300 వందల మందికి వైద్యం చేసి డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, అన్ని రక్త పరీక్షలు చేసి



మందులు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట కు కట్టుబడి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చెపించినందుకు తల్లి తగ్గ తనయుడు అని ఊరి ప్రజలు మెచ్చుకుంటున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అభ్యర్థి ఇస్సార్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సంబశివరావ్, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, గ్రామ అధ్యక్షులు ఇందారపు లక్ష్మన్, యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు జంగం భాను చందర్, ప్రధాన కార్యదర్శిలు చెట్టుపల్లి ముకుందాం, బడిశా ఆదినారాయణ, సీనియర్ నాయకులు పయ్యావుల బాబురావు, యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి, కర్రీ ప్రేమ్ కుమార్, బేత వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నగర సమస్యలపై శాసన సభలో ప్రస్థావించిన నాయినికి కృతజ్ఞతలు

**రియల్ ఎస్టేట్ క్రెడాయి అసోషియేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సమావేశం**



వరంగల్, జులై 30 (తీన్మార్ న్యూస్): వరంగల్ మహా నగర పాలక సంస్థలోని రియల్ ఎస్టేట్ క్రెడాయి అసోషియేషన్, వ్యాపారులు, బిల్డర్లు, అపార్ట్మెంట్ వాసులు, గృహ నివాస యజమానులు మరియు ఆధారిత కుటుంబ సభ్యులందరు మంగళవారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ వేధికగా గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో రియలేస్టేట్ మరియు బిల్డర్ లు ఎదుర్కొంటున్న ఫెనాలిజేషన్ 25శాతం టాక్స్ పై ప్రస్తావించి మా వినతిని సభ వేధికగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లిన తరుణంలో మంగళవారం ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రస్తావన తరువాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సత్వర పరిష్కార దిశగా అడుగులు వేయాలని కోరుతున్నామన్నారు. నగరాల అభివృద్ధి,ప్రభుత్వ పరమైన అభివృద్ధి రెండు కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం పన్నులపై తీసుకునే నిర్ణయంతో ముడిపడిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క సహాయ సహకారాలు రియాల్ ఎస్టేట్ మరియు బిల్డర్ రంగాలను ఉండాలని కోరుతున్నామన్నారు. అనతి కాలంలో వరంగల్ మహా నగర సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి మరొక సారి వరంగల్ మహా నగర పాలక సంస్థలోని క్రెడాయి వరంగల్ పక్షాన కృతజ్ఞాభివందనలు తెలియజేస్తున్నాం, సమస్యల పరిష్కారాల పట్ల అకుంఠిత పోరాట ఇలాగే సాగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో క్రెడాయి వరంగల్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శి మనోహర్, ఉపాధ్యక్షులు అమరేందర్ రెడ్డి, శాఖమురి అమరేశ్వర్, రవీందర్ రెడ్డి, కోశాధికారి వెంకట మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శులు రజినీకాంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి మరియు కార్యదర్శి వరుణ్ అగర్వాల్ లు పాల్గొన్నారు.

# మిస్ ఫైర్.. మహిళ కాలిలోకి దూసుకెళ్లిన బుల్లెట్



హైదరాబాద్: నగరశివారు నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంధంగూడలో ఓ మహిళ కాలి లోకి బుల్లెట్ దూసుకెళ్లిన ఘటన కలకలం రేపింది. పద్మ అనే మహిళ తన ఇంటి ఆవరణలో దుస్తులు ఉతికి ఆరేస్తున్న క్రమంలో ఒక్కసారిగా బుల్లెట్ దూసుకొచ్చి కాలును గాయపరిచింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలికి చేరుకున్న నార్సింగ్ పోలీసులు విచారణ చేపట్టారు. ఆర్మీ ఫైరింగ్ రేంజ్‌లో జవాన్లు ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా ఈ ఘటన జరిగినట్టు గుర్తించారు. ఇలాంటి ఘటన జరగడం ఈ నెలలో ఇది రెండోసారి అని బాధితులు ఆరోపించారు.

# నత్తనడకన పంటల నమోదు

**క్రాపు బుకింగ్ చేయడంలో ఏఈవోల నిర్లక్ష్యం**
**- మండలంలో సాగు 21,600 వేల ఎకరాలు**
**- క్రాఫ్ బుకింగ్ జరిగింది 3,800 వేల ఎకరాలు**



మల్హర్ రావు: ఖరీఫ్ లో సాగవుతున్న పంటల నమోదు నత్తనడకన సాగుతోంది. క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను ఆన్లైన్ చేయాల్సిన వ్యవసాయ విస్తీర్ణ అధికారులు (ఏఈ వోలు) నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లుగా రైతుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు సాగైన పంటల వివరాలను సేకరించడానికి బద్ధకిస్తున్నారని, కొందరైతే ఫీల్డ్ కు వెళ్లకుండా ఆఫీసుకు పరిమితమై అక్కడి నుంచే గుడ్డిగా లెక్కలు వేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మండల స్థాయి అధికారి నుంచి కింది స్థాయి ఏఈవోలను సమన్వయం చేసుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో క్రాప్ బుకింగ్ ప్రక్రియ నెమ్మదించింది. ఫలితంగా ఖరీఫ్ పంటల నమోదులో మండలం వెనుకబడినట్లుగా తెలుస్తోంది. సాగవుతున్న పంటలకు క్రాప్ బుకింగ్ మధ్య చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. మండలంలో అధికారుల లెక్కల ప్రకారం వరి15,000 వేల ఎకరాలు, పత్తి 3,500 వేల ఎకరాలు, మిర్చి 2,500 వేల ఎకరాలు, ఇతర పంటలు 600 ఎకరాలు మొత్తం 21,600 వేల ఎకరాల్లో పంటలు సాగవుతాయని తెలిసింది. ఇందులో 3,800 ఎక రాల్లో, 18 శాతం మాత్రమే క్రాప్ బుకింగ్ జరిగినట్లుగా వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఇంకా దాదాపు 17,800 ఎకరాలకు క్రాప్ బుకింగ్ చేయాల్సి ఉంది.

ఆలస్యమైతే ఇబ్బందులు పంటల వివరాల నమోదును ఎప్పటికప్పుడు చేయడం వలన ప్రభుత్వాని సరైన డేటా అందుతుంది. తద్వారా ఏ రైతు ఏ పంట అమ్ముతున్నాడనేది ప్రభుత్వానికి ముందుగా తెలుస్తుంది. ధాన్యం కొనుగోళ్లలో కూడా అవకతవకలు జరగడానికి ఆస్కారం ఉండదు. ఒకవేళ క్రాప్ బుకింగ్ చేయడం ఆలస్యం చేస్తే కొనుగోళ్ల దగ్గరికి వచ్చే సమయానికి ఏఈవోలు ఏదో ఒక పంటను నమోదు చేసి చేతులు దులుపుకుంటారు. మండలంలో ఇలాంటి సంఘటనలు గతంలో జరిగి రైతులు ఇబ్బందులు పడిన పరిస్థితులు సైతం ఉన్నాయి. పంటల నమోదుకు ప్రతి ఐదువేల ఎక రాలకు ఒక ఏఈవోను ప్రభుత్వం నియమించింది. వారు వారి పరిధిలో సాగవుతున్న పంటల వివరాలను ఆన్లైన్లో ఎంట్రీ చేయడానికి ప్రత్యేక యాప్ ఇచ్చింది. ఫీల్డ్లోకి వెళ్లి ఫొటో దిగి అక్కడ సాగవుతున్న పంటలను చూసి నమోదు చేయాలి. ఏఈవోలు ఎంట్రీ చేసిన డేటా సరైందో కాదో తెలుసుకునేందుకు ఏవో,ఏడీ,డీఏవో ఫీల్డ్కు వెళ్లి పరిశీలిస్తారు. అయితే క్షేత్రస్థాయిలో ఇదంతా సక్రమంగా జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలను పాటించి పనిచేసే వారు మండలంలో కొందరు మాత్రమే ఉన్నట్టుగా రైతులు చెబుతున్నారు..దీనికి తోడు రుణమాఫీ కార్యక్రమం రావడంతో ఏఈవోలు క్రాపు బుకింగ్ పూర్తిగా మరిచిపోయారని తెలుస్తోంది.మండల వ్యవసాయ అధికారులు మాత్రం క్రాప్ బుకింగ్ కు సెప్టెంబర్ వరకు తుది గడువు ఉన్నట్టుగా చెబుతున్నారు.

# సామాజిక చైతన్య దీక్షలను జయప్రదం చేయాలి

**- ఉమ్మడి మండలలా అధ్యక్షులు కృష్ణస్వామి, శ్రీనివాస్**



హుస్నాబాద్ రూరల్ : జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో డిల్లీలో చేపట్టే సామాజిక చైతన్య దీక్షలను మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల అధ్యక్షులు బూరుగు కిష్టస్వామి, యాస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆగస్టు 7, 8, 9 తేదీలలో ఢిల్లీలో జరిగే సామాజిక చైతన్య దీక్షల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాలల పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ లో సామాజిక చైతన్య దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ,జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరు కానున్నాట్లు పేర్కొన్నారు. దీక్షలలో కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా నుండి మాలలు దళిత గిరిజన బహుజన సంఘాలు మేధావులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బందెల హరీష్ బాబు, నోముల బాలయ్య, జెల్ల రమేష్ ,బోజు రమేష్, జాల శ్రీనివాస్, సంపత్, గడిపె బాలు, లావుడ్య బీక్య నాయక్ వేణు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ రాజేశ్వరరావుకి ఘన సన్మానం

**బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**
**విద్య అనే ఆయుధం ఉన్నత లక్ష్యాలకు మార్గం**
**పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిఎస్ రాజేశ్వరరావు**





ఆత్మకూర్, జులై 30 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ డిఎస్ రాజేశ్వరరావు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రముఖులు పెద్దలు, పలువురు కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది ప్రిన్సిపాల్ డిఎస్ రాజేశ్వరరావు పదవి కాలంలో చేసిన సేవలను వారు కొనియాడారు. వృత్తిపట్ల వారి యొక్క అంకితభావాన్ని సిబ్బంది కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డిఎస్ రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదవి విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే కానీ జీవితానికి కాదని ఆయన అన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ కళాశాల సిబ్బంది ప్రిన్సిపాల్ కి సన్మాన కార్యక్రమం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాప్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ రాజకీయాలను తిప్పికొడదాం

**- 73 శాతం సంపద కార్పొరేట్ల చేతుల్లో..**
**- కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం**
**- బానిసత్వం నుంచి ప్రజలను రక్షించగల ఏకైక పార్టీ సీపీఐ(ఎం)**
**- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సోమయ్య**
**- షాద్‌నగర్‌లో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు**

షాద్‌నగర్: కొన్ని పార్టీలు మతాన్ని పెంచి పోషిం చడమే ఎజెండాగా పని చేస్తున్నాయని, మత తత్వ రాజ కీయాలను తిప్పికొట్టాలని సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సోమయ్య పిలుపుని చ్చారు. షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం ఈదులపల్లి గ్రామం కాక రిసార్ట్‌లో సీపీఐ(ఎం) జిల్లా స్థాయి రాజ కీయ శిక్షణా తరగతులు సోమవారం ప్రారం భం అయ్యాయి. శిక్షణ తరగతులకు ముం దుగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి వర్గ స భ్యులు బి.సామెల్ ఎగురవేశారు. అనం తరం ఏర్పాటు శిక్షణా తరగతుల్లో రాష్ట్ర నాయకులు సోమయ్య పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో మతతత్వ రాజకీయానికి వ్యతిరేకం గా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. మతతత్వ పార్టీలను ప్రోత్సహించకూ డదని తెలిపారు. దేశంలో మతతత్వ శక్తులు రాజకీయ రంగంలో చొరబడుతూ సమాజా న్ని అభివృద్ధి చెందనీయ కుండా కుల, మతాల మధ్య చిచ్చుపెడుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని హెచ్చరించారు. అంతేకా కుండా మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాడని, భారతదేశంలో 73 శా తం ఆస్తి ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ శ క్తుల వద్ద ఉందని తెలిపారు. కాబట్టి దేశ సం పద మొత్తం కార్పొరేట్ల చేతుల్లో కేంద్రీకృ తమైందని వివరించారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో బాగుపడిం ది పెట్టుబడు దారులే తప్ప పేదవాడు బాగుపడింది లేదని వాపోయారు. ఆదానీకి సంబంధించిన బ్యాంకు రుణాలను మొత్తం పేదవారిపైన వేసి రుణాలను మొత్తం మాఫీ చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. పేదవారికి లోన్లు ఇవ్వడానికి ఎంతో ఆలోచించే బ్యాంకులు, ధనవంతులకు లోన్లు ఇవ్వడమే కాకుండా వారి లోన్లు మాఫీ చేస్తూ వారిని దేశం దాటించి బయటికి పంపించే ప్రయత్నాలు ఎన్నో చేశారని వివరించారు. బానిసత్వం నుంచి ప్రజలను విముక్తులను చేసే పార్టీ ఏదైనా ఉంది అంటే అది సీపీఐ(ఎం) పార్టీ మాత్రమే అన్నారు. పార్టీని నడిపించేందుకు ఎంతో మంది తమ జీవితాలను పణంగా పెట్టారని గుర్తు చేశారు. భారత పాలక వర్గాల పార్టీల ను ఎదుర్కొని నిలబడే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని కొని యాడారు. ఒక వ్యక్తి పార్టీలో సభ్యత్వం పొందాలంటే సంవత్సరం పార్టీ కోసం పని చేయాలని, సంవత్సర కాలంలో పా ర్టీకి సంబంధించిన అనేక విషయాలలో తర్ఫీదు పొందాలని అన్నారు. పూర్తిగా సభ్యత్వం పొందాలంటే పార్టీలో ఉన్న వారిలో ఇద్దరి సా క్షుల సంతకాలు పెట్టడం వలన పార్టీ పూర్తి కార్యక్రమాలలో పాల్గొనడానికి అవకాశం ఉం టుందని అన్నారు. పెట్టుబడి దారి వర్గం నుంచి శ్రామిక వర్గాన్ని రక్షించాలంటే, అంతేకా కుండా కుల,మత తారతమ్యాలు లేకుండా ప్రజలు జీవించాలంటే పార్టీ బలపడాలని అన్నారు. మతం, కులం లేని ఏకైక పార్టీ తమదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.రాజు, చంద్రమో హన్, జగదీష్, పగడాల యాదయ్య, శోభన్, కవిత, నర్సిరెడ్డి, అంజయ్య, శ్రీనునాయక్, ఈ శ్వర్, కుర్మయ్య, జగన్, ప్రణరు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కురిక్యాలలో నేతకార్మికుల రాస్తారోకో

**- గుడ్డ ఉత్పత్తులకు ఆర్డర్లు కల్పించాలని డిమాండ్**
**- ఉధృతమైన నేతకార్మికులు ఆందోళన**



గంగాధర : పవర్ లూమ్స్ వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం వస్త్రోత్పత్తి ఆర్డర్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గంగాధర మండలం కురిక్యాల ప్రధాన రహదారిపై గర్శకుర్తి గ్రామ పవర్ లూమ్స్ కార్మికులు రాస్తారోకో చేపట్టారు. కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిలోని కురిక్యాల రహదారిపై చేపట్టిన రాస్తారోకోలో పెద్ద సంఖ్యలో పవర్ లూమ్స్ కార్మికులు పాల్గొని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో పెద్ద సంఖ్యలో ఉన్న పవర్ లూమ్స్ పై వస్త్ర ఉత్పత్తులు తయారు చేయడానికి ప్రభుత్వపరంగా ఎటువంటి గుడ్డ ఉత్పత్తి ఆర్డర్లు కల్పించక పవర్ లూమ్స్ పరిశ్రమ స్తంభించింది. దీంతో గత ఎనిమిది మాసాలుగా వస్త్రోత్పత్తులు లేక యజమానులు, ఆసాములు, కార్మికులు అవస్థ పడుతున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన బతుకమ్మ చీరల తయారి తరహా ఏదేని గుడ్డ ఉత్పత్తులకు ఆర్డర్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ పలు నినాదాలు చేశారు. గర్శకుర్తి గ్రామంలో గత ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్న కార్మికులు రాస్తారోకో ద్వారా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేశారు. గత పదేళ్ల కింద గ్రామంలో చోటు చేసుకున్న నేతన్నల ఆత్మహత్యలు, ఆకలిచావులు మళ్లీ పునరావృతం కాకముందే గర్శకుర్తి వస్త్ర పరిశ్రమలకు ప్రభుత్వం గుడ్డ ఉత్పత్తి ఆర్డర్లు కల్పించి ఆదుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు.

# నేతకార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్**



గంగాధర : గంగాధర మండలం గర్శకుర్తి గ్రామ పవర్ లూమ్స్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై గల కురిక్యాల రోడ్డుపై రాస్తారోకో చేపట్టిన గర్శకుర్తి, ఉప్పరమల్యాల, రంగారావుపల్లి గ్రామాల పవర్ లూమ్స్ యజమానులు, కార్మికులకు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పవర్ లూమ్స్ వస్త్ర పరిశ్రమకు బతుకమ్మ చీరల ఆర్డర్లను కల్పించి నేతన్నలకు బతుకుదెరువుపై భరోస కల్పిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఆత్మహత్య చేసుకునే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. గతంలో భీవండి, ముంబై, సూరత్ వంటి అనేక ప్రాంతాలకు వలస వెళ్లిన నేత కార్మికులు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన బతుకమ్మ చీర వస్త్ర ఉత్పత్తులతో వలసలకు అడ్డుకట్ట పడిందని అన్నారు. గతంలో ఉత్పత్తి చేసిన ప్రభుత్వానికి అందించిన బతుకమ్మ చీరలకు సంబంధించిన రూ. 260 కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి రోజు చేతినిండా పనుండేలా బతుకమ్మ చీరల తరహాలో ప్రభుత్వం గుడ్డ ఉత్పత్తులకు ఆర్డర్లను కల్పించాలని అవసరం ఉందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గర్శకుర్తి గ్రామంలో గత ఆరు రోజులుగా నేతకార్మికులు రిలే నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వపరంగా అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తర్వాత గర్శకుర్తి గ్రామంలోనే పవర్ లూమ్స్ ఉన్నాయని అన్నారు. పనులు లేక నేతకార్మికులు ఆకలి చావులు, ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. నేత కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేదంటే నేత కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని, కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ, ప్రధాన కార్యదర్శి అన్నదాస్ శ్రీనివాస్, నాయకులు దూస లచ్చయ్య, గాలి లక్ష్మీరాజం, చిందం సత్యనారాయణ, చిందం శ్రీనివాస్, కార్మిక సంఘం అధ్యక్షుడు గడ్డం నారాయణ తో పాటు యాజమానులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ, ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ శ్రీనివాస్ నాయకులు దూస లచ్చయ్య, గాలి లక్ష్మిరాజంతో పాటు గర్షకుర్తి, ఉప్పరమల్యాల, రంగారావుపల్లి గ్రామాలకు చెందిన పవర్ లూమ్స్ యజమానులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్తిలో కలుపు కష్టాలు

**- విపరీతంగా పెరిగిన గడ్డి**
**- వర్షాలతో వ్యవసాయ పనులకు ఆటంకం**
**- ఆందోళనలో రైతులు**



మల్హర్ రావు: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట ఎదిగే సమయంలో కలుపు మొక్కలు రైతులను ఇబ్బంది పెడుతోంది. వర్షం ఏకధాటిగా పడుతుండడంతో కలుపుతీత పనులు కొనసాగించే అవకాశం లేదు.పత్తి గడ్డి రోజురోజుకూ పెరుగుతోంది. వరుస వర్షాలతో కూలీలు కూడా దొరకని పరిస్థితి. దీనికి తోడు పంటచేలలో వర్షపునీరు నిలిచి మొక్కలు ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి.

**ప్రధాన పంటగా పత్తి..**

మండలంలో వరి తరువాత రెండవ ప్రధాన పంటగా పత్తి సాగు చేస్తున్నారు.మండలంలో 3,500 వేల ఎకరాల్లో సాగవుతోంది. రైతులు సాగు చేసిన పత్తి అక్టోబర్ లో దిగుబడి ప్రారంభం అవుతుంది. చేతికోచ్చే వరకు నాలుగు నెలలు రైతులు పంటను కాపాడు కోవాల్సి ఉంటుంది. పత్తి సాగుకు ఒక ఎకరానికి పెట్టుబడి కోసం రైతులు రూ. 20 వేల నుంచి రూ. 25 వేల వరకు ఖర్చు పెడుతారు. ప్రస్తుతం సాగు చేసిన పత్తి దాదాపుగా 45 రోజుల మాత్రమే అవుతుంది. గత పది రోజులుగా ఎడతెరిపి లేకుం డా వర్షం కురుస్తుండడంతో విపరీతంగా కలుపు పెరిగింది. దీంతో పత్తి మొక్కలు ఎదగడం లేదు. ఎకరానికి 20 మందికి పైగా కూలీలు అవసరమవు తారు. కూలీలకు రోజుకు రూ. 300 చొప్పున కూలీ డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. రైతులకు ఎకరానికి రూ. 4 వేల నుంచి రూ. 5 వేల వరకు అదనంగా

**రానున్న రోజుల్లో తెగుళ్ల సోకే అవకాశం..**

ఇప్పుడే ఇలా ఉంటే పూత, కాత దశలో మరింత తెగుళ్లు సోకితే ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు.

కాగా మండలంలో అధికశాతం నల్లరేగడి,ఎర్రరిగడి భూములు కావడంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లతో పంటచేలలో తేమ, వర్షపునీరు వారం రోజుల వరకు ఆరే పరిస్థితి లేదు. లోతట్టు పంట చేలలో నీరు నిలిచి పంట పంట సైతం దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సివిల్స్ అభ్యర్థుల మరణం

న్యూఢిల్లీ, ఢిల్లీ రావ్స్ కోచింగ్ సెంటర్ ఘటనపై విద్యార్థి లోకం భగ్గుమంటోంది. కోచింగ్ సెంటర్ సెల్లార్‌లో వరదనీటిలో మునిగి ముగ్గురు విద్యార్థులు చనిపోవడానికి నిర్వాహకులే కారణమంటూ స్టూడెంట్స్ భారీ ఆందోళన చేపట్టారు. కరోల్‌బాట్ మెట్రో స్టేషన్ దగ్గర విద్యార్థులు బైఠాయించారు. దీంతో పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. కరోల్‌బాగ్ మెట్రోస్టేషన్‌ను ముట్టడించిన వందలాదిమంది విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది ప్రమాదం కాదని , కోచింగ్ సెంటర్ నిర్వాహకులు , అధికారులు చేసిన హత్యలేనని విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.రావ్స్ కోచింగ్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు చనిపోయారు. ఇప్పటికే కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఇద్దరిని అరెస్ట్ చేశారు పోలీసులు. కోచింగ్ సెంటర్ దగ్గర విద్యార్థుల ఆందోళనతో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. సహచరుల మృతిపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి ఆతిషి.. నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించారు.రాజేంద్రనగర్ ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో వర్షపు నీటితో రావ్స్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ సెల్లార్ మునిగిపోయింది. సెల్లార్‌లో లైబ్రరీలో చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు చనిపోయారు. రాత్రి 7 గంటల సమయంలోనే తాము నీటిలో చిక్కుకున్నామంటూ పలువురు అభ్యర్థులు ఫైర్ స్టేషన్‌కు కాల్ చేశారు. కాని ఫైర్ సిబ్బంది రాడానికి ఆలస్యమైంది. ట్రాఫిక్ కారణంగా రెండు గంటల ఆలస్యంగా రావడంతో.. అప్పటికే నీటిలో చిక్కుకున్న వారిలో ఒకరు చనిపోయారు. పోలీసులు అక్కడకు వచ్చినా.. కొందరినే రక్షించగలిగారు. ఫైర్ సిబ్బందితోపాటు.. ఔఆఖీఈ కూడా అక్కడకు చేరుకుని కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ నుంచి నీటిని తోడే ప్రక్రియ ప్రారంభించారు. దాదాపు ఐదు గంటల పాటు శ్రమించినా? ముగ్గురు అభ్యర్థుల్ని కాపాడలేకపోయారు.రావ్స్ కోచింగ్ సెంటర్ రోడ్డు కంటే కిందకు ఉండటంతో.. వరద నీరు భారీగా వచ్చి చేరింది. వరద వస్తున్న సమయంలో సెల్లార్‌లోని లైబ్రరీలో దాదాపు 30మంది ఉన్నట్లు సివిల్ సర్వీస్ అభ్యర్థులు చెబుతున్నారు. చాలామంది వరద నుంచి తప్పించుకున్నా.. ముగ్గురు మాత్రం సెల్లార్‌లో చిక్కుకుని బయటకు రాలేక చనిపోయారు. వర్షం, వరదతో.. షార్ట్ సర్క్యూట్ కారణంగా.. లైబ్రరీలో బయోమెట్రిక్ డోర్స్ క్లోజ్ అయ్యాయని.. ప్రమాదం నుంచి బయటపడ్డవారు చెబుతున్నారు.మృతుల్లో ఒకరు సింగరేణి మేనేజర్ కూతురు తాన్య సోనిగా గుర్తించారు. తాన్య స్వస్థలం బీహార్. మరో ఇద్దరు యూపీ, కేరళకు చెందిన అభ్యర్థులుగా పోలీసులు తేల్చారు.

# తాము సురక్షితం అనే భావన విశ్వాసాన్ని ప్రజలకు మరింత పెంపొందించాలి..

### పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

రామగుండం: డయాల్ 100,112 కాల్ వచ్చిన వెంటనే స్పందించి తొందరగా సంఘటన స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోని డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందితో డయాల్ 100,112 కాల్స్ పై స్పందన వారి పనితీరు పై జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించడం జరిగింది. సందర్భంగా సిపి మాట్లాడుతూ. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24ి7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసేబుల్ పోలిసింగ్, ప్రోఆక్టివ్ పోలీసింగ్ ఉండాలి. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్ మరియు రద్దీ ప్రాంతాల్లో, విసబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ నిర్వహించాలి. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలేత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలను ఎస్ హెచ్ ఓ లు సందర్శించాలి. శాంతి భద్రతల పరిరక్షణ మరియు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో డయాల్ 100, 112 టోల్ ఫ్రీ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వర చర్యలుతీసుకోవాలన్నారు.పోలీసు సిబ్బందిపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సత్వర స్పందన, అత్యున్నత ప్రమాణాలను పాటించాలని సూచించారు. డయాల్ 100,112 హెల్ప్ లైన్ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది అని ఆపదలో ఉన్న బాధితులు పోలీసుల సహాయం కోసం డయల్ 100 కి ఫోన్ చేస్తారని ప్రతి పోలీసులు గుర్తించాలి. డయాల్ 100,112 వచ్చే ఫోన్ కాల్ విషయంలో ఎస్ఐ, సీఐ ఏసీపీ ల పర్యవేక్షించాలన్నారు. డయల్ 100 కాల్స్ పై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని బాధితులకు అందించిన సహాయాలను సైతం రికార్డు చేయడం జరుగుతుందన్నారు. సిబ్బందికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు ప్రధాన పాత్ర పోషిస్తూ, సిబ్బందితో కలిసి పట్టణంలలో, గ్రామాలలో దయాల్ 100, 112లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ దయాల్ 100 కి కాల్ చేస్తే తాము సురక్షితంగా ఉన్నట్లు అనే భావన ప్రజలలో మరింత పెంపొందించాలన్నారు. పోలీస్ శాఖ పై ప్రజలకున్న విశ్వాసాన్ని మరింత పెంచుతూ ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలన్నారు. దయాల్ 100 కాల్ వచ్చిన తర్వాత పోలీసులు బాధితులను చేరుకునే రెస్పాన్స్ సమయాన్ని తగ్గించాలని, తొందరగా సంఘటన స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జూ మీటింగ్ లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది, ఇన్స్పెక్టర్ సిసి ఆర్బీ బుద్దె స్వామి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మధు లు, ఎస్ఐ లు, పాల్గొన్నారు.

# రేవ్ పార్టీపై లోతుగా విచారణ...

హైదరాబాద్: రేవ్ పార్టీలు అంటే ఎక్కడో సిటీ శివారుల్లో ఫామ్‌హౌజ్‌ల్లో జరిగేవి అనుకునే వాళ్లం. కానీ తాజాగా హైదారబాద్‌లో విస్తుపోయే నిజం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఏకంగా అపార్ట్‌మెంట్‌లోనే రేవ్ పార్టీ నిర్వహించారు కొందరు ప్రబుద్ధులు. ఈ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఉన్న క్లౌడ్9 అపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన రేవ్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. రేవ్ పార్టీలో మొత్తం 20 మంది యువతీ, యువకులు పాల్గొన్నట్లు గుర్తించారు. విదేశీ మద్యంతో పాటు భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. రేవ్ పార్టీలో దొరికిన వారికి తల్లిదండ్రుల సంక్షేమంలో కౌన్సిలింగ్ ఇచ్చారు డ్రగ్ కంట్రోల్ ఐజీ కమలాసన్‌రెడ్డి. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 10 మందికి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. క్లౌడ్ 9 అపార్ట్‌మెంట్‌లో బర్త్ డే పార్టీ పేరుతో రేవ్ పార్టీ నిర్వహించారన్నారు కమలాసన్‌రెడ్డి. రేవ్ పార్టీ కేసులో స్టూడెంట్స్ కూడా ఉన్నారన్నారు. గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చారన్న సమాచారంతో ఆ కనెక్టివిటీపై ఫోకస్ పెట్టామన్నారు. ఇదిలా ఉంటే.. 20 మందిలో 14 మంది యువకులు, 6గురు యువతులు పట్టుబడ్డారు. వీరిలో చాలా మంది వయసు 25 నుంచి 35 ఏళ్ల మధ్యలోనే ఉండడం ఆందోళనకరమని డ్రగ్ కంట్రోల్ ఐజీ కమలాసన్ రెడ్డి అన్నారు. వీరిలో అమ్మాయిలు ఉండడం మరింత ఆందోళన కలిగిస్తోందని ఐజీ చెప్పుకొచ్చారు. కాగా తెలంగాణవ్యాప్తంగా 600కుపైగా ఎన్‌డీపీఎస్ కేసులు నమోదయ్యాయన్నారు డ్రగ్ కంట్రోల్ ఐజీ కమలాసన్‌రెడ్డి. ఇప్పటివరకు 911 మందిని అరెస్ట్ చేయడంతో పాటు 3500 కిలోల గంజాయి సీజ్ చేశామన్నారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ చేయడమే లక్ష్యమన్నారు డ్రగ్ కంట్రోల్ ఐజీ కమలాసన్‌రెడ్డి. క్లౌడ్ 9 అపార్ట్‌మెంట్ రేవ్‌పార్టీ కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చారన్న సమాచారంతో ఆ కనెక్టివిటీపై ఫోకస్ పెట్టారు పోలీసులు. తెలంగాణను డ్రగ్ ఫ్రీగా చేయడమే లక్ష్యమన్నారు డ్రగ్ కంట్రోల్ ఐజీ కమలాసన్‌రెడ్డి

# పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఎర్రబెల్లి

వరంగల్: ఎర్రబెల్లి దయాకరరావు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. అయితే దయాకర్ రావు కొద్దిరోజుల క్రితం పార్టీ మారుతున్నట్లు పెద్ద ఎత్తిన ప్రచారం జరిగింది. అయితే పార్టీ మార్పు అంశాన్ని పక్కన పెడితే. ఎర్రబెల్లి బీఆర్ఎస్ పార్టీతో అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాస్ లీడర్ గా కొనసాగుతున్న నేత ఎర్రబెల్లి దయాకర్ రావు. 30 సంవత్సరాలుగా క్రియాశీలక రాజకీయ నేతగా ఉన్న దయాకర్ రావు ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. 2014 ఎన్నికల తరువాత దయాకర్ రావు బీ అర్ ఎస్ లో చేరి 2018 లో మంత్రి అయ్యారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దయాకర్ రావు ఎమ్మెల్యేగా ఓడిపోవడం, బీ అర్ ఎస్ అధికారానికి దూరం కావడం జరిగింది. దీంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు పార్టీ వీడుతున్నారు. అదే దారిలో నెల రోజుల క్రితమే దయాకర్ రావు కాంగ్రెస్ లోకి వెళ్తున్నట్లు ప్రచారం జరిగింది. అయితే పార్టీ మారడం పై బ్రేక్ పడింది. దీంతో ఎర్రబెల్లి ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారు. పార్టీ మారుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం కావడం టిఆర్ఎస్ అధినేత ఆ పార్టీ నేతలు సైతం దయాకర్ రావు పార్టీ మారడం ఖాయమని డిసైడ్ అయ్యారు. దయాకర్ రావు పార్టీ మారే అంశంకు ఒకసారి బ్రేక్ పడడంతో ఆయన బీఆర్ఎస్ లో ఉండలేక పార్టీ మారలేక ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ఎర్రబెల్లి కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలతో పాటు పార్టీ నేతలతో పెద్దగా టచ్ లో ఉండడం లేదట. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అనేక విమర్శలు చేస్తున్న నేపథ్యంతో కేటీఆర్ నేతృత్వంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారు. వరంగల్ జిల్లాలో కీలక నేతగా ఉన్న దయాకర్ రావు కాళేశ్వరం టూర్ కు దూరంగా ఉన్నారు. అయితే దయాకర్ రావు అందుబాటులో లేకుంటే కాళేశ్వరం సందర్శనకు వెళ్లేదు అనుకోవచ్చు.

కానీ ఎర్రబెల్లి హైదరాబాద్ లో ఉంది కూడా పార్టీ చేపట్టిన కార్యక్రమానికి వెళ్ళక పోవడంతో పెద్ద చర్చ జరుగుతుంది. దీంతో దయాకర్ రావు పార్టీకి దూరంగా ఉంటున్నారనే అనుమానాలకు బలం చేకూరుతుంది. దయాకర్ రావు పార్టీ కార్యక్రమాలకు అంటెండ్ కాకపోవడంతో పాటు నియోజకవర్గానికి కూడా దూరంగా ఉంటున్నారు. నియోజకవర్గానికి వస్తే బీఆర్ఎస్ పార్టీ నేతలతో సమావేశం కావడం, మాట్లాడడంతో పాటు పార్టీ లైన్ లో వెళ్లాల్సి వస్తుందని ఉద్దేశంతో అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారట. ఒకవేళ వరంగల్ నగరానికి వచ్చిన పార్టీ నేతలతో మాట్లాడడం కలవడం లేదట. రావడం స్వంత పనులు చూసుకొని వెళ్ళడం తప్ప పార్టీ కోసం పనిచేయడం లేదనే చర్చ జరుగుతుంది. ఎర్రబెల్లి పార్టీ మారడం ఖాయమని పార్టీ భావిస్తుందడంతో ఆ పార్టీ నేతలు కూడా ఎర్రబెల్లి పట్టించుకోవడం లేదనే చర్చ లేకపోలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తిరుగులేని నేతగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు అటు పార్టీ మారలేక ఇటు సొంత పార్టీలో ఉండలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది.

# కాళేశ్వరం పూర్తికి రూ.1.47 లక్షల కోట్లు కావాల్సిందే

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణాలు తీసుకున్నారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది. ఓ వైపు మీడియా ముందుకొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. ఇందుకు కౌంటర్‌గా మంత్రులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. అన్ని పంపులు రన్ చేస్తే కరెంట్ బిల్లే రూ.10 వేల కోట్లు అవుతుందని తేల్చిచెప్పారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు. అన్ని మోటార్లు రన్ చేస్తే వ్యయం ఇంకా పెరుగుతుందన్నారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమిషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని బిఆర్ఎస్ ఆరోపిస్తుందని చెప్పారు. మేడిగడ్డ కూలినప్పుడు కూడా అధికారంలో బిఆర్ఎస్ ఉందని వివరించారు. మేడిగడ్డ పిల్లర్లు 6 అడుగుల లోపలికి కుంగాయన్నారు. నాసిరకంగా నిర్మించడంతోనే కుంగిందని ఎన్ డి ఎస్ ఏ, రిపోర్టులో ఉందని తెలిపారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని. కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మేడిగడ్డ దగ్గర ఎవరో బాంబులు పెట్టినట్లు ఫైల్ చేశారని చెప్పారు. బ్యారేజీ కుంగినా మాజీ సీఎం కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. పూర్తిసామర్థ్యంతో పంపింగ్ చేస్తే. ఏదైనా ప్రమాదం జరిగితే. మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాచలం కూడా కొట్టుకుపోతుందని హెచ్చరించారు. ఎన్డీ ఎస్ఏ సలహా మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు తెరిచామని వివరించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వమే నీళ్లను వదిలిందని తెలిపారు. డీపీఆర్‌లోని అంశాలను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదన్నారు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని చెప్పారు. ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని అన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# గంజాయి... చెకింగ్ కిట్స్...

కరీంనగర్: గంజాయి, డ్రగ్స్ ను సమూలంగా అరికట్టేలా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు దూకుడు పెంచారు. గంజాయి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ బ్రీత్ అనలైజర్ టెస్ట్ మాదిరిగా గంజాయి టెస్ట్ కిట్ లను అన్ని పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేశారు. తొలి రోజే 8 మందిపై గంజాయి కేసులు నమోదు చేసి 390 గ్రాముల గంజాయి, 5 గంజాయి సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్?. అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ, సిరిసిల్ల టౌన్ సి.ఐ లతో కలసి గంజాయి టెస్ట్ కిట్ల ను ఆవిష్కరించారు. గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిసై తాగే వారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడాని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు. గంజాయి మత్తు పదార్థాలను అక్రమ రవాణాకు చెక్ పెడుతూ గంజాయిని పట్టుకుంటున్నారే గాని వాటిని సేవించే వారిని గుర్తించడం కష్టంగా మారిందని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీస్ గంజాయి తాగే వారిని గుర్తించడానికి అన్ని పోలీస్ స్టేషన్లలోకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి తీసుకవచ్చామని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే,గంజాయి టెస్ట్ లు నిర్వహించి వాటికి బానిసైన వారిని పట్టుకోవడం జరుగుతుదన్నారు. జిల్లాలో గంజాయి సేవించేవారు ఇకనుంచి పోలీసుల చేతిలో తప్పించుకోలేరని స్పష్టం చేశారు.గంజాయి కిట్ల సహాయంతో గతంలో గంజాయి కేసులల్లో నిందితులుగా ఉన్న వారు వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందా లేదా అని పరిశీలించడం జరుగుతుందన్నారు. అనుమాస్పదంగా తిరుగుతు కనపడిన వారిని సిరిసిల్ల, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట్, గంభీరవుపేట్ పోలీస్ స్టేషన్లలో గంజాయి కిట్స్ తో పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చిన వారిని, వారికి గంజాయి సరఫరా చేసిన వారిని 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 390 గ్రాముల గంజాయి,05 గంజాయి సిగరెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ వివరించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 50 గంజాయి కేసులు నమోదు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆ కేసులకు సంబంధించి 150 మందిని అరెస్టు చేసి 32 కేజీల వరకు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ ప్రకటించారు. ఇక నుంచి ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ మాదిరిగానే గంజాయి టెస్టులు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# ఖమ్మంలో హైటెక్ వ్యభిచారం...

ఖమ్మం: త్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అరచేతిలో ప్రపంచాన్ని ఆవిష్కృతం చేసింది. ఖండాంతరాల ఆవతల జరిగిన ఉదంతాలనూ క్షణాల్లో వీక్షించగలిగే నైపుణ్యం ఇప్పుడు అందరికీ అందివచ్చింది. అయితే ఇది కొత్త పుంతలు తొక్కుతున్న అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నప్పటికీ ఇదే సాంకేతికతను అందిపుచ్చుకుని కొందరు వెర్రి తలలు వేస్తున్న తీరు విస్మయం కలిగిస్తోంది.రెండు దశాబ్దాల కిందట అవతలి వ్యక్తి పలుకులను వినిపించే ఫోన్ ఓ అద్భుతం. ఇప్పుడు అదే ఫోన్ ఎన్నో మహాద్భుతాలకు వేదికవుతోంది. ఫొటో క్లిక్ మనిపించి సుదూర ప్రాంతాలకు సైతం పోస్ట్ చేయగలిగే పరిజ్ఞానం వాట్సాప్. అయితే ఇదే వాట్సాప్ అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారిపోయింది. ఖమ్మం నగరంలో చాటుమాటు రాసలీలలకు ఇది సులువైన? హైటెక్ మార్గమైంది.నిశబ్ద విప్లవానికి ఓ ప్రతీక వాట్సాప్. మంచైనా, చెడైనా దేనినైనా ఇట్టే చేరవేయగల ఓ సమాచార వేదిక అది. ఫొటోలను చిటెకెలో చేరవేయగల ఓ సూపర్ ఫాస్ట్ సాధనం. కాగా ఇది ఖమ్మంలో హైటెక్ రాసలీలల యంత్రంలా మారిపోయింది. అవును.. ఇది నిజం! నానాటికీ విస్తరిస్తున్న ఖమ్మం నగరంలో చాటు మాటు అసాంఘిక కార్యకలాపాలు కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి.నగరంలోని కొన్ని నివాస గృహాల్లో ఎప్పటి నుంచో రాసలీలలు సాగుతున్నాయన్నది అంగీకరించాల్సిన విషయమే?! అయితే ఇప్పటి వరకూ ఇది నేరుగా బేరసారాలతోనే సాగిపోయింది. ఇప్పుడు సీన్ మారింది. శ్రమ తగ్గింది. ఈ కార్యకలాపాలు కూడా సులువైన హైటెక్ మార్గాన్ని ఎంచుకున్నాయి. ఇదే వృత్తిగా వ్యాపార లావాదేవీలు సాగించే కొందరు వ్యక్తులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన వాట్సాప్ ను వేదిక చేసుకున్నారు.విటులను ఆకర్షించి వల వేసేందుకు వాట్సాప్ గ్రూపులు కదం తొక్కుతున్నాయి. కొందరు నిర్వాహకులు పాత కస్టమర్లను ఆసరాగా చేసుకుని తమ వ్యాపార సామ్రాజ్యాన్ని మూడు బేరాలు, ఆరుగురు విటులు అన్న చందంగా విస్తరిస్తున్నారు. ఖమ్మం నగరంలో ఇలా పదుల సంఖ్యలో వాట్సాప్ గ్రూపులను క్రియేట్ చేసినట్లు సమాచారం. ఎవరైనా ఒక్కసారి గ్రూప్ లోకి వచ్చి చేరితే ఇక రోజూ అందమైన అమ్మాయిల ఫొటోలు వారి సెల్ ఫోన్లలోకి వచ్చి చేరుతూ ఉంటాయి. ఆకర్షితులైతే వాట్సాప్ లో చాట్ చేస్తే సరి. అమ్మాయి ఫొటోను ఎంపిక చేసుకుంటే ఆ తర్వాత నిర్వాహకులు బేరసారాల్లోకి దించేస్తారు. అంతా సవ్యంగా సాగి బేరం కుదిరితే ప్లేస్ ఎవరు చెప్పినా ఓకే. ఇందుకోసం కొన్ని ప్రత్యేక గృహాలు సైతం ఏర్పాటై ఉండటం గమనార్హం. ఖమ్మంలోని సారథీనగర్, మామిళ్లగూడెం, ముస్తఫానగర్, కవిరాజ్నగర్ ప్రాంతాల్లో ఉండే కేంద్రాల్లోకి విటులను ఆహ్వానిస్తారు. ఒక వేళ అక్కడికి వెళ్లడానికి వారు ఇష్టపడకపోతే వారు కోరిన చోటికే అమ్మాయిలను పంపిస్తారు. ఆ తర్వాత ముందుగా వాట్సాప్లో కుదుర్చుకున్న బేరం మేరకు సొమ్ములు చెల్లించి వెనుదిరగాల్సి ఉంటుందన్న మాట.ఖమ్మం నగరంలో చాటు మాటు రాసలీలలు సాగిస్తూ విటులు, మహిళలు పట్టుబడిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం అందుకునే పోలీసులు లాడ్జీలు, ఇతర నివాస ప్రాంతాల్లో సాగుతున్న రాసలీలలపై వల విసిరి పట్టుకునే వారు. పుడు ఖమ్మం నగరంలో ఇలాంటి సంఘటనలు చాలా వరకు తగ్గిపోయాయి. అంటే చాటు మాటు రాసలీలలు సాగడం లేదని కాదు అర్థం. మరింత చాటు మాటుగా సాగిపోతున్నాయి. వాట్సాప్ వేదికగా సాగిపోయే రాసలీలలను గుర్తించడం అంత సులువైన పనేం కాదు. పక్కనే ఉన్న వ్యక్తికి కూడా తెలియకుండా ఫోన్లో సాగించే ఈ కార్యకలాపాన్ని పసి గట్టడం ఖాకీలకు కూడా కత్తిమీద సాములాంటిదే. సాంకేతికతను ఆసరాగా చేసుకుని యదేశ్చగా సాగిపోతున్న చాటు మాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టే లేకుండాపోతోంది. ఖమ్మం నగర నలు దిక్కుల్లో విస్తరించిన నిర్వాహకులు ఎంచక్కా కస్టమర్ల సంఖ్యను నానాటికీ పెంచుకుంటూ చైన్ బిజినెస్ కు నాందీ పలుకుతున్నారు. ఆసక్తి చూపే విటులు సైతం వీటి పట్ల ఆకర్షితులవుతున్నారు. రేపటి పౌరులుగా దేశ భవితను తీర్చి దిద్దాల్సిన యువత తస్మాత్ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇలాంటి వలపు వలలో చిక్కుకుని బంగారు భవితను బుగ్గిపాలు చేసుకుంటే రేపటి తరానికి మార్గదర్శకులు కరువవుతారు. బీ కేర్ ఫుల్ సుమీ.!

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి..

### అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన..

### జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికారులకు సూచించారు. జగిత్యాల ప్రాంతములోని కొత్త వాడ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద జరుగుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ...ఇటీవల కాలంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఇప్పటికే గుర్తించామని, దానికనుగుణంగా నిధులు కేటాయించామని తెలిపారు. ఎంతవరకు పనులు పూర్తి చేశారని త్వరగా అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల మరమ్మతు పనులు జరుగుతున్నాయని, స్థానికంగా ఉండే సిబ్బంది అంతా పనులు పూర్తిచేసేలా సహకరించాలని కోరారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందించాలని సూచించారు.విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసేందుకే ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను తీసుకొని విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల వసతులను కల్పిస్తుందని అన్నారు తొందరగా పూర్తి చేసి విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ పనులను నాణ్యతతో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య , ఏఈ శరన్ తేజ, పాఠశాల ఉపాధ్యాయులు,నాయకులు కూతురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ నగర్ పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలన...

రాజన్న సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ పీ. హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని డాక్టర్ కృష్ణవేణి ని అడుగగా, మొత్తం 34 లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 24 పూర్తి చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో వేగంగా కొత్త వైరస 'నారో 'వ్యాప్తి

హైదరాబాద్: కరోనా వైరస్ నుంచి ఈ మధ్యనే తేరుకున్నామో లేదో మరో సరికొత్త వైరస్ హైదరాబాద్ లో వేగంగా వ్యాపిస్తోంది. దానిని 'నొరో వైరస్' అంటున్నారు. ఈ వైరస్ పై జిహెచ్ఎంసి హెచ్చరికలు చేసింది. ఎక్స్ వేదికగా పలు సూచనలు చేసింది.నొరో వైరస్ లక్షణాలు: చలి జ్వరం, వాంతులు, విరేచనాలు, నీరసం, కడుపు నొప్పి, డీహైడ్రెషన్. దీని బారిన పడకుండా ఉండాలంటే చేతులను సబ్బుతో శుభ్రంగా కడుగుకోవాలి. కాచి చల్లార్చి, వడబోసిన నీరు త్రాగాలి. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రస్తుతం ఈ వైరస్ యాకుత్ పురా, మలక్ పేట్, డబీర్ పురా, పురానీ హవేలి, మొఘల్ పురా వంటి పలు ప్రాంతాలలో వ్యాపిస్తోంది. చాలా మంది ఆసుపత్రుల్లో చికిత్స కోసం చేరుతున్నారు కూడా!

# పంచాయితీ ఎన్నికల దిశగా అడుగులు

హైదరాబాద్: పంచాయతీలే దేశానికి పట్టుగొమ్మలు.. పంచాయతీ అభివృద్ధే దేశ అభివృద్ధిని ప్రతిబింబిస్తుంది అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ. గ్రామ స్వరాజ్యం వర్ధిల్లాలని పిలుపునిచ్చారు. ఆమేరకే రాజ్యాంగంలో స్థానిక సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వబడింది. పంచాయతీల ద్వారా గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. కానీ, పాలకుల నిర్లక్ష్యం కారణంగా.. పంచాయతీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. పల్లెలకన్నా.. పట్టణాల అభివృద్ధికే పాలకులు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా ఇప్పటికీ చాలా గ్రామాల్లో కనీస సదుపాయాలు లేవు. కరెంటు లేని గ్రామాలు ఇప్పటికీ ఉన్నాయి. ఇందుకు ప్రధాన కారణం పాలకుల నిర్లక్ష్యమే. పాలకవర్గాలు ఉంటే.. సమస్యలు కాస్తో కూస్తో పరిష్కారం అవుతాయి. ప్రస్తుతం తెలంగాణలో ఐదు నెలలుగా పంచయతీలకు పాలకవర్గాలు లేవు. ప్రత్యేక అధికారులు పాలనా బాధ్యతలు చూస్తున్నారు. దీంతో పల్లెల్లో సమస్యలు పెరుగుతున్నాయి. అభివృద్ధి కుంటుపడుతోంది. మౌలిక సదుపాయాలు కూడా కల్పించేవారు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాల పై సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం(జూలై 26)న సమీక్ష చేయాలని నిర్ణయించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై ఆయన చర్చించనున్నట్లు తెలుస్తోంది. కులగణన జరిగితేనే రిజర్వేషన్ల పెంపు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో బీసీ గణన, గణన లేకుండా రిజర్వేషన్ల పెంపుపై చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష జూలై 15న సమీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ (వెనుకబడిన తరగతుల) కోటాను పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు నివేదిక ఇవ్వాలని సూచించారు. మరోవైపు రాష్ట్రంలో కులగణన చేపట్టాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఇందుకు నిధులు కూడా కేటాయించింది. అయితే కుల గణనకు కనీసం ఐదు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పటికే పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి ఆరు నెలలు కావస్తోంది. కులగణన చేపడితే మరో ఆరు నెలలు ఎన్నికలు లేకుండానే పంచాయతీల పాలన సాగించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో జూలై 26న నిర్వహించే సమీక్షలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న ఆసక్తి నెలకొంది.ఇదిలా ఉంటే.. పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం విడదల చేసే 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. ఎన్నికలు జరిగేతేనే నిధులు వచ్చే అవకాశం ఉంది. ఇక నిధుల కొరత కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాదిగా నిధులు విడుదల చేయడం లేదు. దీంతో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. సమస్యలు పేరుకుపోతున్నాయి. చేపట్టిన పనులకు బిల్లులు రావడం లేదు. ఇప్పటికే గత పాలకవర్గాలకు భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ సమస్యలన్నింటికీ నిధుల కేటాయింపే పరిష్కారం.

అందుకు ముందుగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కులగణన చేయకుండానే రిజర్వేషన్ల పెంపు అంశంపై సీఎం సమావేశంలో కూలంకషంగా చర్చించే అవకాశం ఉంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశించారు. ఈ నేపథ్యంలో అధికారులు తాజా సమావేశానికి ఎలాంటి ప్రతిపాదనతో వస్తారన్నది ఉత్కంఠ రేపుతోంది. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు సమావేశంలో వివరించే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే.. కర్ణాటకలో 2015లో, బిహార్‌లో 2023లో బీసీ గణన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ 2023లో బీసీ కుల గణన చేశారు. కానీ ఫలితాలు వెల్లడించలేదు.

# 15 తర్వాత లిక్కర్ రేట్లు పెంపు

నల్గోండ, ఈ దేశంలో మందు బాబులకు మించిన దేశభక్తులు ఉన్నారా అని ఓ సినిమాలో ఓ పాత్ర అడుగుతుంది. ప్రభుత్వాన్ని నడిపేది కేవలం మందు బాబులే అని అర్థం వచ్చేలా అతని స్పీచ్ ఉంటుంది. వినడానికి అతిశయోక్తి గా అనిపించినా..ప్రస్తుత ప్రభుత్వాలకు మందు బాబులే ఆదాయ మార్గాలుగా కనిపిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హామీలు నెరవేర్చాలంటే తప్పనిసరిగా ఆదాయం పెంచుకోవాలి. ఇప్పటికిప్పుడు ధరలు పెంచినా జనం నుంచి తీవ్ర ఆగ్రహం వస్తుంది. అందుకే ప్రత్యామ్నాయ మార్గం ఏదైనా ఉందంటే అది లిక్కర్ రేట్లు పెంచడం ఒక్కటే మార్గం. తెలంగాణ సర్కార్ ఇప్పుడు అదే దిశగా ఆలోచిస్తోంది. ఆగస్టు 15 తర్వాత లిక్కర్ రేట్లు రెట్టింపు చేసి ఆదాయాన్ని భారీగా సమకూర్చుకోవాలని రేవంత్ సర్కార్ ఆలోచిస్తోంది.ఈ సంవత్సరం లిక్కర్ అమ్మకాల ద్వారా రూ.40 వేల కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు అధికారులు. గత ఏడాది మద్యం అమ్మకాల ద్వారా రూ.36,493 కోట్ల మేరకు ఆదాయం వచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో వరుస ఎన్నికలు ఉండటంతో మద్యం అమ్మకాలకు కలిసొచ్చింది. ఎన్నికలలో మద్యం ఏరులై పారింది. రాజకీయ నాయకులు డబ్బుకు లెక్క చేయక అటు కార్యకర్తలు, ఇటు ఓటర్లకు మద్యం వాళ్ల సొంత డబ్బులు ఖర్చుపెట్టి ఉచితంగా అందించడంతో మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి.అయితే ఈ ఏడాది కూడా పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం అమ్మకాలు బాగానే ఉంటాయని అంచనాలు ఉన్నాయి. కల్తీ మద్యం పైనా ప్రభుత్వం దృష్టిపెట్టింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చీప్ లిక్కర్ ను అదుపుచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. మద్యం ధరలు 20 శాతం పెంచితే బాగుంటుందని భావిస్తోంది ప్రభుత్వం.

# అందుబాటులోకి మరో 10 వేల సీట్లు

హైదరాబాద్: ఇంజినీరింగ్ చేసే విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో కొత్తగా మరో 9 వేల బీటెక్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తుంది. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది రెండో విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం కాగా, 27, 28 తేదీలలో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ జరగనుంది. ఈ నేపథ్యంలో పెంచనున్న సీట్లు నేడు లేదా రేపు అందుబాటులోకి రానున్నాయి. ఈ రెండు రోజుల్లోనే కొత్త సీట్లకు విద్యాశాఖ అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.రాష్ట్రంలో డిమాండ్ లేని బ్రాంచీల స్థానలంలో సీఎస్ఈ, ఇతర బ్రాంచీల ద్వారా సుమారు 7వేల సీట్లతో అదనంగా 20వేల 500 కొత్త సీట్లు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు విద్యాశాఖ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే కొత్త సీట్లను అందుబాటులోకి తీసుకొచ్చేందకు ఏఐసీటీఈ సైతం ఆమోదం తెలిపింది.రాష్ట్ర ప్రభుత్వం తొలివిడత కౌన్సెలింగ్ లో సుమారు 2,600 సీట్లకు అనుమతి ఇచ్చింది. అయితే రెండో విడత కౌన్సెలింగ్ కు సుమారు 9వేల వరకు మంజూరు చేసేందుకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం కసరత్తు పూర్తి చేశారు. దాదాపు సగం సీట్లకు కోత విధించిందని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయి.తొలి విడత కౌన్సెలింగ్ లో 75,200 మందికి ఇంజినీరింగ్ సీట్లు లభించాయి. వీరంతా ఇప్పటికే ట్యూషన్ ఫీజు చెల్లంచడంతోపాటు ఆన్ లైన్ లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలి. ఇప్పటికే గడువు ముగిసింది. అయితే కేవలం 55వేల మంది విద్యార్థులు మాత్రమే రిపోర్టు చేయగా.. మిగతా 20వేల మంది విద్యార్థులు రిపోర్టు చేయలేదు. ఇందులో చాలామంది మేనేజ్‌మెంట్ కోటాలో చేరే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# కోకాపేట మెట్రో రెట్టింపు వ్యయం

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణం ప్రతిపాదనలను ప్రభుత్వం సవరించింది. పాత వాటి స్థానంలో కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. మునుపటి ప్రాతిపాదనల్లో భాగంగా 5 కారిడార్లలో 70 కిలో మీటర్ల మేర నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. తాజా సవరింపుతో అది 78.4 కిలో మీటర్లకు చేరుకుంది. అంచనా వ్యయం కూడా పెరిగి రూ. 24, 042 కోట్లకు చేరుకుంది.హైదరాబాద్ మెట్రో రెండో దశ దూరం, అంచనా వ్యాయాలు పెరిగాయి. రాయదుర్గం నుంచి విప్రో కూడలి , ఫైనాన్షయల్ డిస్ట్రిక్‌లోని యూఎస్ కాన్సులేట్ వరకు 8 కిలోమీటర్ల మార్గాన్ని మొదట ప్రాతిపాదించారు. దీన్ని కోకాపేట్ నియోపోలీస్ వరకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇక్కడ 3.3 కిలో మీటర్లకు పైగా దూరం పెరిగింది. ఈ కారణంగా అంచనాలు భారీగా పెరిగాయి. మెట్రో డిపో కూడా అక్కడే ఏర్పాటు చేసేందుకు అనువైన భూముల కోసం అధికారులు కొద్ది రోజుల క్రిందట పరిశీలించారు.మరో వైపు కంగా 10 వేల కోట్ల రూపాయలను కేటాయించడంతో నగరవాసులు హ్యాపీగా ఫీలవుతున్నారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు ఫుల్‌స్టాప్ పడుతుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ స్థాయిలో నిధులు ఎప్పుడూ కేటాయించలేదన్నది ప్రజల మాట.ఇందుకు కారణాలు లేకపోలేదు. హైదరాబాద్ సిటీలో ప్రతీ ఏడాది జనాభా పెరుగుతోంది అందుకు తగ్గట్టుగా సదుపాయాలు లేవన్నది పాలకపక్షం మాట. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయించామని చెబుతోంది. వచ్చే ఏడాది జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. నిధుల కేటాయింపు అధికార పార్టీ కలిసి వస్తుందన్నది నేతల మాట.రెండోవైపు తెలంగాణలో జనాభా పెరుగుదలను పరిశీలిస్తే.. మిగతా జిల్లాల కంటే హైదరాబాద్ సిటీలో జనాభా క్రమంగా పెరుగుతోంది. 2026లో నియోజక వర్గాల పునర్విభజన ఉంది. ప్రస్తుతమున్న 119 సీట్ల నుంచి 150కి పైగా పెరిగే ఛాన్స్ ఉందని అంటున్నారు. సీట్ల పెంపు కూడా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉంటుందని సమాచారం. అది జరిగితే పాలక పక్షానికి తిరుగులేదని అంటున్నారు.గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి కంటే బాగా చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా అధికారులు చెబుతున్నా రు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిని ఓఆర్ఆర్ వరకు విస్తరించాలని ఆలోచన చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ నేపథ్యంలో పాలకపక్షం భారీ ఎత్తున నిధులను బడ్జెట్‌లో కేటాయించినట్టు చెబుతున్నారు. రాబోయే మూడేళు ఈ విధంగా కేటాయింపులు ఉంటాయన్నది అధికారులు చెబుతున్న మాట. రానున్న రోజుల్లో హైదరాబాద్‌కు మహర్దశ పట్టడం ఖాయం.

# ఇక సెంటిమెంట్ కు సెలవు

హైదరాబాద్: తొలి తెలంగాణ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటినుంచి కేసీఆర్ ఎక్కువగా సెంటిమెంట్ నే ఫాలో అవుతూ కనిపించారు. ఆయన లక్కీ నెంబర్ ఆరు కావడంతో ఏ పని తలపెట్టినా ఆరు అంకె కలిసొచ్చేలా కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చేవారు. ఆయన కారు నెంబర్ కూడా అన్నీ కలిపితే ఆరు అంకే వస్తుంది. జిల్లాల సంఖ్య పెంచినప్పుడు కూడా 10 ఉమ్మడి జిల్లాలను 33 జిల్లాలుగా ప్రకటించారు. మూడు ప్లస్ మూడు కలిపితే ఆరు. ఇదే సెంటిమెంట్ తో సారు కారు పదహారు అంటూ పార్లమెంట్ ఎన్నికలలోనూ సక్సెస్ సాధించారు. కొత్త సచివాలయం ఏర్పాటు సమయంలోనూ కీలక 6 ఫైళ్లపై సంతకాలు చేసిన కేసీఆర్ తన కార్యాలయాన్ని కూడా ఆరో ఫ్లోర్ లో ఏర్పాటు చేసుకున్నారు.అసెంబ్లీ ఫలితాల చేదు అనుభవంతో తన పార్టీ కార్యాలయం వాస్తును కూడా మార్చేశారు. ఇక కేసీఆర్ కోయినాపల్లి సెంటిమెంట్ అందరికీ తెలిసిందే. ప్రతి ఎన్నికలకు ముందు కేసీఆర్ సిద్ధిపేటలో కొలువైన కోయినాపల్లికి వెళ్లి అక్కడ వెంకటేశ్వరునికి పూజ చేయించి తన నామినేషన్ దాఖలు చేసేవారు. ఇప్పటికీ అదే సెంటిమెంట్ ఫాలో అవుతున్నారు. ఏ కార్యక్రమానికి వెళదామనుకున్నా చేతి భుజానికి దట్టీ కట్టించుకుని వెళ్లడం కూడా ఆనవాయితీగా వస్తోంది. ఎన్నికల ప్రచారమైనా, కార్యకర్తల సమావేశమైనా ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ చేతి భుజానికిక దట్టీ కట్టించుకుని వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఘోర ఓటమిని చవిచూసిన కేసీఆర్ కు ఈ మధ్య ఏ ఒక్కటీ కలిసిరావడం లేదు. పార్లమెంట్ ఎన్నికలలోనూ ఒక్క సీటు సాధించుకోలేకపోయారు. పైగా పార్టీ నుంచి ఎమ్మెల్యేలు క్యూకట్టి మరీ కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, అటు కుమార్తె కవిత లిక్కర్ కేసులో తీహార్ జైలులో ఉండటం, తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను వెలికి తీస్తున్నామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టడం వీటన్నింటితో విసిగి వేసారిపోయిన కేసీఆర్ ఇకపై సెంటిమెంట్ ను పక్కన పెట్టేద్దామని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు తొలి సారి ప్రతిపక్ష నేత హోదాలో అడుగుపెట్టారు కేసీఆర్. అయితే చేతికి మాత్రం ఎప్పటిలాగానే దట్టీ లేదు.అంతకు ముందు కేసీఆర్ ఎక్కడికి వెళ్లాలన్నా మాజీ హోం మంత్రి మహమ్మద్ ఆలీని పిలిపించుకుని దట్టీ కట్టించుకునేవారు. అదే సెంటిమెంట్ ను కొన్ని సంవత్సరాలుగా పాటిస్తూ వచ్చారు. అయితే మొన్నటి అసెంబ్లీలో అడుగుపెట్టే వేళ కేసీఆర్ భుజానికి దట్టీ లేకపోవడంతో చర్చనీయాంశం అయింది. మహమ్మద్ ఆలీ సైతం కేసీఆర్ వద్దకు రాలేదని సమాచారం. ఒక వేళ ఆయన రాకున్నా ఫోన్ చేసి పిలిపించుకునేవారు కేసీఆర్. ఈ సారి అలాంటిదేమీ జరగలేదంటే సెంటిమెంట్ పక్కకు పెట్టినట్లేనా అని జనం చర్చించుకుంటున్నారు.సెంటిమెంట్ ప్రకారం పోతుంటే అన్నీ రివర్స్ అవుతున్నాయి ఈ మధ్య. పాత సచివాలయానికి సైతం వాస్తు ప్రకారం బాగుండకపోవడంతో పాత సచివాలయం వాస్తు మార్పులతో రెండో సారి అధికారంలోకి వచ్చారు కేసీఆర్. అయితే కొత్త సచివాలయం కట్టిస్తే చరిత్రలో మిగిలిపోతామని భావించారు. కానీ అది కాస్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉపయోగపడుతోంది. ఇలా వరుసగా తనకి అపశకునాలు కలగడంతో సెంటిమెంట్ పైనే విరక్తి పెంచుకున్నట్లు సమాచారం. ఈ సారి సెంటిమెంట్ పట్టించుకోకుండా ఏ పనైనా చేపట్టాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. దట్టీ సెంటిమెంట్ తో పాటు మిగిలిన సెంటిమెంట్లకు కూడా ఫుల్ స్టాప్ పెట్టేలా ఉన్నారు.

# దంచి కొడుతున్న వానలు

ముంబై, ఉత్తరాదిన భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఢిల్లీలోనూ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఢిల్లీ, ముంబై మహా నగరాల్లో ఎడతెరిపి లేని వానలతో పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ముంబైను భారీ వర్షాలు ముంచెత్తడంతో రెడ్ అలర్ట్ ప్రకటించారు. పుణెలో విద్యుత్‌షాక్‌తో నలుగురు మృతి చెందారు.ముంబైలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నడుము లోతు నీళ్లు రావడంతో జనం నరకయాతన పడుతున్నారు. చాలాచోట్ల సబ్‌వేల్లోకి నీళ్లు చేరాయి. గుజరాత్‌లో వరద బీభత్సం కొనసాగుతోంది. పోర్‌బందర్, సూరత్, జునాఘడ్ , వడోదర జిల్లాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. పలు జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. గుజరాత్‌లో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. భారీ వర్షాల ధాటికి రాష్ట్రంలోని పలు జలపాతాలకు వరద నీరు పోటెత్తింది.దేశ రాజధాని ఢిల్లీని కూడా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఢిల్లీలోని సీపీ ఔటర్ సర్కిల్, మోతీబాగ్, రింగ్ రోడ్ ప్రాంతాల్లో.. రోడ్లపై మోకాళ్లలోతు నీళ్లు నిలవడంతో..ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హిమాచల్‌ప్రదేశ్ కులూ జిల్లాను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. దీంతో మనాలీ-లేహ్ జాతీయ రహదారిని మూసివేశారు. ఉత్తరాదిన భారీ వర్షాలతో జనజీవితం స్తంభించింది. ఉత్తరాఖండ్ ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా పవిత్ర పుణ్యభూమి ఉత్తరాఖండ్ అస్తవ్యస్థంగా మారింది. కొండచరియలు విరిగిపడటంతో యాత్ర నిలిపివేశారు అధికారులు.గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. మరోవైపు ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు హిల్ స్టేట్‌కు వెళ్లిన యాత్రికులు ఈ వర్షాలకు చిక్కుకుపోతున్నారు. తాజాగా రుద్రప్రయాగ్ జిల్లాలోని మద్మహేశ్వర్ ఆలయం సమీపంలో సుమారు 50 మంది యాత్రికులు చిక్కుకుపోయినట్లు స్థానిక అధికారులు తెలిపారు.రుద్రప్రయాగ్ జిల్లాలోని మద్మహేశ్వర్ ఆలయం ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురుస్తోంది. వరదల కారణంగా మార్కండ నదిపై నిర్మించిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోయినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. దీంతో ఆలయానికి వెళ్లిన భక్తులు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్ యాత్రికులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

# ఆపరేషన్ సర్ప్ వినాశ్...

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు తర్వాత లోయలో ప్రశాంత వాతావరణం కనిపించింది. దీంతో భారతీయులు స్వేచ్ఛగా కశ్మీర్‌కు రాకపోకలు సాగించారు. మరోవైపు విదేశీ పెట్టుబడులు కశ్మీర్‌కు వస్తున్నాయి. అయితే రెండుళ్లుగా కశ్మీర్‌లో మళ్లీ ఉగ్ర కదలికలు పెరిగాయి. కార్యకలాపాలు పెరుగుతున్నాయి. రెండేళ్లలో ఉగ్రవాదుల దాడుల్లో 48 మంది సైనికులు వీరమరణం పొందారు. ఇదిలా ఉంటే.. తాజాగా లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత, త్వరలో కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో కశ్మీర్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. లోయలో అశాంతి, అభద్రత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేతకు భారత ఆర్మీ సిద్ధమైంది సర్ప్ వినాశ్ 2.0 పేరుతో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టాలని నిర్ణయించింది. గడిచిన 21 ఏళ్లలో సైన్యం చేపట్టిన అతిపెద్ద ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ఇదే. దీనిని నేరుగా ప్రధాన మంత్రి కార్యాలయం పర్యవేక్షిస్తుంది. 55 మంది ఉగ్రవాదులను ఏరివేయడమే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ ఈ ఆపరేషన్ చేపట్టినట్లు సమాచారం. ఇక ఈ ఆపరేషన్‌లో భాగస్వాములైన అధికారులు నేరుగా భద్రతా సలహాదారుకు నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఆపరేషన్ సర్ప్ వినాశ్‌లో భాగంగా 150 కిలోమీటర్ల మేర విస్తరించి.. నిటారుగా ఎక్కడం, దట్టమైన అడవులు, గుహలు వంటి అడ్డంకులను ఎదుర్కొనడం వంటి సవాళ్లు ఉంటాయి. ఇందుకు ఇండియన్ ఆర్మీ సిద్ధమైంది. విజయమే లక్ష్యంగా పనిచేయబోతోంది. ఉగ్రవాదులను అంతమొం దించేందుకు భారత సైన్యం ఆపరేషన్ చేపట్టింది. ఈమేరకు ఉగ్రవాదుల జాబితాను కూడా భారత ఆర్మీ సిద్ధం చేసింది. ఉగ్రవాదుల వెనుక ఉన్న ఉగ్రవాద సంస్థల జాబితా కూడా రూపొందించింది. రెండేళ్లలో మరణించిన 48 మంది సైనికుల త్యాగాలు వృథా కావొద్దన్న ఉద్దేశంతో, ఉగ్రవాద భయంతో వణుకుతున్న కశ్మీరీల మోములో ఆనందం చూడాలని ఈ ఆపరేషన్ చేపట్టారు.ఆపరేషన్ సర్ప్ వినాశ్‌లో భాగంగా సైన్యం కీలకమైన ప్రాంతాల్లో సైనికులను మోహరించింది. 200 మంది స్నైపర్లు, 500 మంది పారా కమాండర్లతోపాటు 3 వేల మంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. దేశంలోని ఇతర సెక్యూరిటీ ఏజెన్సీ లను సమన్వయం చేసుకుంటూ ఇండియన్ ఆర్మీ ఈ ఆపరేషన్ నిర్వహిస్తుంది. 1995 నుంచి 2003 మధ్య కాలంలో ఇండియన్ ఆర్మీలో కీలకపాత్ర పోషించిన విలేజ్ డిఫెన్స్ గార్డ్స్ సహాయం కూడా తీసుకోనుంది. స్థానిక పరిస్థితుల, ఎదురయ్యే సవాళ్లపై వీరికి అవగాహన ఉంది. కీలక ఉగ్రవాదులను హతమార్చడంతోపాటు వారికి ఆహారం, ఆయుధాలు అందించే క్షేత్రస్థాయి నెట్‌వర్క్‌ను నిర్వీర్యం చేయడమే ఈ ఆపరేషన్ టార్గెట్. ఇండియన్ ఆర్మీ హిట్ లిస్ట్‌లో 55 మంది ఉగ్రవాదులు ఉన్నారు. వీరి ఏరివేతే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా ప్రస్తుతం డోడా, కఠువా, ఉధంపూర్, రాజౌరీ, పూంచ్, రియాసీలో సైనిక చర్య ప్రారంభమైంది. జమ్మూ కశ్మీర్‌ను ఉగ్రవాద కేంద్రం చేయాలనుకుంటున్న పాకిస్తాన్ ప్రణాళికను ఈ ఆపరేషన్‌తో విచ్ఛినం చేయనుంది ఇండియన్ ఆర్మీ. ఈ ఆపరేషన్‌లో భాగంగా కఠినమైన సవాళ్లు ఏటవాలులు, అనేక గుహలు, సహజ రాతి మార్గాలు, అడవి జంతువులను ఆర్మీ ఎదుర్కొంటుంది.ఇదిలా ఉంటే.. కశ్మీర్‌లోని దట్టమైన అడవులు ఉగ్రవాదులకు సహకరిస్తున్నాయి. అడవుల్లో సుమారు వెయ్యి గుహలు ఉన్నట్లు ఆర్మీ గుర్తించింది. వీటిలో ఉగ్రవాదులు తలదాచుకుంటు న్నారని భావిస్తోంది.ఈ ఆపరేషన్‌లో మిషన్ లక్ష్యాలను సాధించడానికి స్థానిక బలగాలు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ కలిసి పనిచేస్తాయి ఆపరేషన్ సర్ప్ వినశ్ అనేది జమ్మూ మరియు కాశ్మీర్‌లోని పీర్ పంజాల్ శ్రేణిలోని హిల్ కాకా పూంచ్?సురన్‌కోట్ ప్రాంతంలోని ఉగ్రవాద స్థావరాలను నిర్మూలించడానికి 2003 ఏప్రిల్, మే నెలల్లో భారత సైన్యం మొదటిసారి చేపట్టింది. క్లిష్టమైన ఈ సైనిక చర్య జమ్మూ కాశ్మీర్‌లో 65 మంది ఉగ్రవాదులను హతమార్చింది. అతిపెద్ద ఉగ్రవాద రహస్య స్థావరాలను కూల్చివేసింది. 9 పారా?ఎస్ఎఫ్‌చే హిల్ కాకాలోని పీక్ 3689ని స్వాధీనం చేసుకోవడం ఈ ఆపరేషన్‌లోని కీలక ఘట్టాలలో ఒకటి. అదనంగా, 6 రాష్ట్రీయ రైఫిల్స్, 163వ బ్రిగేడ్, 100వ బ్రిగేడ్ మరియు 15వ కార్ప్స్ వంటి విభాగాలు విస్తృత ఆపరేషన్‌లో ముఖ్యమైన పాత్రలు పోషించాయి.

# మావోయిస్టుల కోసం జల్లెడ

హైదరాబాద్: ఒకవైపు ఎన్‌కౌంటర్ల పరంపర కొనసాగుతుంటే.. మరోవైపు తెలంగాణ చత్తీస్‌గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో హై అలెర్ట్ కొనసాగుతోంది. మావోయిస్టులను మట్టుబెట్టేందుకు పోలీస్ బలగాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే జూలై 28 నుండి మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్కరణ వారోత్సవాల నేపథ్యంలో మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు ముందస్తుగా అప్రమత్తం అయ్యారు. అడవులను జల్లెడ పడుతూ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరోవైపు మావోయిస్టు పార్టీ కూడా అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పిలుపు నిచ్చింది..జూలై 28 నుండి ఆగష్టు 3వ తేదీ వరకు జరుగనున్న మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఒకవైపు పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుంటే, మరో వైపు మావోయిస్టులు లేఖలు విడుదల చేసి కాకరేపుతున్నారు. దీంతో తెలంగాణ ? చత్తిస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది.ప్రతియేట నిర్వహించే కార్యక్రమంలోనే భాగంగా జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు జరిగే మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని, పీడిత ప్రజలంతా ఈ ఉత్సవాలలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ నివురుగప్పిన నిప్పులా మారింది.. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.తెలంగాణ, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. గోదావరి తీరం వెంట పోలీసుల నిఘా ముమ్మరం చేశారు. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, ములుగు లో ముమ్మరం తనిఖీలు కొనసాగుతున్నాయి. మరోవైపు కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులు ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.. గోదావరిలో ఇసుక ర్యాంపుల వద్ద ఉన్న వాహనాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాహనాలను స్థానిక పోలీస్ స్టేషనులకు తరలించారు.ఒకవైపు పోలీసుల తనిఖీలు, హై అలెర్ట్ కొనసాగుతుంటే మరోవైపు మావోయిస్టులు లేఖలు విడుదల చేసి సవాల్ విసిరారు.. మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో ఉత్సవాల నేపథ్యంలో ఏం జరుగుతుందో అనే టెన్షన్ టెన్షన్ కొనసాగుతోంది.

# నువ్వు ఇలాగే బౌలింగ్ చేస్తే.. అభిమానులు గుడి కట్టడం ఖాయం

అది పల్లెకెలె మైదానం.. శ్రీలంక ప్రత్యర్థి జట్టు.. భారత్ బౌలింగ్ చేస్తోంది.. బంతి రవి బిష్ణోయ్ చేతిలో ఉంది. స్ట్రైకర్ గా కమిందు మెండీస్ ఉన్నాడు.

రవి బిష్ణోయ్ బంతి వేయగా.. కమిందు భారీ షాట్ కొట్టబోయాడు. అయితే ఆ బంతి బ్యాట్ చివరి అంచుకు తగిలి ఔట్ ఫీల్డ్ లో తక్కువ ఎత్తులో ఎగిసింది. ఆ బంతిని పట్టుకునేందుకు రవి బిష్ణోయ్ తీవ్రంగా ప్రయత్నించాడు. ఇదే సమయంలో ఆ బంతి చివరి అంచు అతని కంటికి కింది భాగంలో తగిలింది. అంతే రక్తం ధారగా వచ్చింది. ఆ రక్తం అతడి ముఖాన్ని తడిపింది. అయినప్పటికీ అతడు డ్రెస్సింగ్ రూమ్ లోకి వెళ్ళలేదు. ప్రథమ చికిత్స చేయించుకొని.. గాయానికి ప్లాస్టర్ అంటించుకుని అలానే మ్యాచ్ ఆడాడు.. చివరికి కమిందు ను ఔట్ చేశాడు. క్రికెట్ పై తనకు ఉన్న మక్కువను చాటుకున్నాడు.. ఓ వైపు గాయం ఇబ్బంది పెడుతున్నప్పటికీ.. ఏమాత్రం వెనకడుగు వేయలేదు. తన అద్భుతమైన స్పిన్ బౌలింగ్ తో ఆకట్టుకున్నాడు.



ఇక రెండో టీ20 మ్యాచ్ లోనూ రవి బిష్ణోయ్ అదరగొట్టాడు.. వాస్తవానికి మొదటి మ్యాచ్లో ఓడిపోయిన శ్రీలంక.. రెండవ టి20 మ్యాచ్లో ఇన్నింగ్స్ ధాటిగా ఆరంభించింది. శ్రీలంక ఓపెనర్ నిశాంక 32 పరుగులు చేసి మెరుగైన ఆరంభాన్ని అందించాడు. కుషాల్ పది పరుగులు మాత్రమే చేసి అవుట్ అయినప్పటికీ.. నిశాంక, కుశాల్ ఫెరీరా జోడి దూకుడుగా ఆడింది. వీరిద్దరూ తొమ్మిది ఓవర్లకు శ్రీలంక స్కోర్ 77 పరుగులకు చేర్చారు. దీంతో మ్యాచ్ చూస్తున్న వారంతా శ్రీలంక భారీ స్కోర్ చేస్తుందని భావించారు. కానీ ఈ దశలో సూర్య కుమార్ యాదవ్ రవి బిష్ణోయ్ ని రంగంలోకి దించాడు. ఎప్పుడైతే రవి చేతుల్లోకి బంతి వెళ్ళిందో అప్పటినుంచి మ్యాచ్ భారత్ వైపు టర్న్ అయింది. శ్రీలంక బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టించిన రవి బిష్ణోయ్.. నిశాంకను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. లంక వేగానికి స్పీడ్ బ్రేకులు వేశాడు. ఆ తర్వాత కమిందు సహకారంతో ఫెరీరా లంక ఇన్నింగ్స్ ముందుకు నడిపించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో 15 ఓవర్లలో రెండు వికెట్లు నష్టానికి లంక 130 పరుగులు చేసింది. చేతిలో ఏడు వికెట్లు ఉండడంతో 190 రన్స్ ఈజీగా చేస్తుందని అనిపించింది. దాని హార్దిక్ పాండ్యా ఒకే ఓవర్ లో వీళ్ళిద్దరినీ అవుట్ చేసి లంకకు కోలుకోలేని షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత బంతి అందుకున్న రవి బిష్ణోయ్ మరింత రెచ్చిపోయాడు. శనక(0), హసరంగ (0)ను పెవిలియన్ పంపించాడు. అద్భుతమైన బంతులు వేస్తూ లంక కష్టాలను మరింత పెంచాడు.. దీంతో భారీ స్కోరు సాధిస్తుందనుకున్న శ్రీలంక తొమ్మిది వికెట్లు కోల్పోయి 161 రన్స్ చేసింది. అనంతరం ఈ లక్ష్యాన్ని (డక్ వర్త్ లూయిస్) భారత్ 6.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి సాధించింది. 26 పరుగులకు మూడు వికెట్లు తీసిన రవి బిష్ణోయ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారం లభించింది. అయితే ఈ మ్యాచ్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన రవి బిష్ణోయ్ పై ప్రశంసల జల్లు కురుస్తోంది. " నువ్వు ఇదే స్థాయిలో బౌలింగ్ చేయి. భారత జట్టులో నీ స్థానం సుస్థిరంగా ఉంటుంది. నీ వైవిధ్యమైన బౌలింగ్ ఆకట్టుకుంటున్నది. ప్రత్యర్థి బ్యాటర్లను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్ లలో ఇదే నిరూపితమైంది. నీ ఫామ్ ఇలానే కొనసాగించు. అప్పుడు కచ్చితంగా టీమిండియా అభిమానులు నీకు గుడి కట్టేస్తారు అంటూ" సోషల్ మీడియాలో నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే శ్రీలంకలో జరిగిన తొలి మ్యాచ్లో గాయపడిన రవి బిష్ణోయ్, రెండో మ్యాచ్లో మూడు వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారం దక్కించుకున్నాడు. గత రెండు రోజులుగా అతడు సోషల్ మీడియాలో మోస్ట్ సెర్చింగ్ పర్సన్ గా నిలిచాడు.

# అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా నయా సెన్సేషన్ స్పెషల్ రికార్డ్..

టీమ్ ఇండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ ఏడాది చాలా ప్రత్యేకమైనది. టెస్టు, టీ20ల్లో భారత్ తరపున అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతను ప్రస్తుతం టీమ్ ఇండియాతో కలిసి శ్రీలంక పర్యటనలో ఉన్నాడు. అక్కడ రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల %టి%20 సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ భారీ ఫీట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఏడాది మరే బ్యాట్స్‌మెన్ చేయలేని అద్భుతాన్ని చేసి చూపించాడు.



ఈ మ్యాచ్‌లో 7 పరుగులు చేసిన తర్వాత యశస్వి జైస్వాల్ తన 1000 పరుగులను 2024 సంవత్సరంలో పూర్తి చేశాడు. విశేషమేమిటంటే.. ఈ ఏడాది 1000 పరుగుల ఫిగర్‌ను అందుకున్న ప్రపంచంలోనే తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతను తప్ప ఈ ఏడాది ఇప్పటి వరకు ఏ బ్యాట్స్‌మెన్ కూడా 900 పరుగులు కూడా చేయలేకపోయాడు. యశస్వి జైస్వాల్ 1000 దాటాడు. టీమిండియా తరపున టెస్టు, టీ20ల్లో మాత్రమే ఆడే అవకాశం అతనికి లభించింది. అయితే, ఈ రెండు ఫార్మాట్ల ఆధారంగా మూడు ఫార్మాట్లలో ఆడే ఆటగాళ్ల కంటే ముందుండడంలో సఫలమయ్యాడు.

ఈ ఏడాదిలో రోహిత్ శర్మ 17 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 833 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు కూడా ఉన్నాయి. అతను 2024 సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన పరంగా నాల్గవ స్థానంలో ఉన్నాడు.

అదే సమయంలో విరాట్ కోహ్లీ ఈ ఏడాది ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడి 238 పరుగులు మాత్రమే చేశాడు. ఈ జాబితాలో అతను చాలా తక్కువ పరుగులు చేశాడు. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ తర్వాత, గిల్ పేరు ఈ జాబితాలో భారత బ్యాట్స్‌మెన్‌గా చేరింది. 2024లో ఇప్పటివరకు 725 పరుగులు చేశాడు.

ఈ ఏడాది టెస్టు ఫార్మాట్‌లో జైస్వాల్ అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఇప్పటి వరకు 6 టెస్టు మ్యాచ్‌ల్లో 74.00 సగటుతో 740 పరుగులు చేశాడు. ఇందులో రెండు డబుల్ సెంచరీలు కూడా ఉన్నాయి. అతను సంవత్సరం ప్రారంభంలో ఇంగ్లండ్‌పై ఈ రెండు డబుల్ సెంచరీలు సాధించాడు. ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 89.00 సగటుతో 712 పరుగులు చేశాడు.

# లక్ష్యసేన్ ఘన విజయానికి విలువే లేదు.. రద్దు చేసిన అధికారులు..

బ్యాడ్మింటన్‌లో భారత్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. లక్ష్యసేన్ కృషి ఫలించలేదు. అతని విజయం రికార్డుల నుంచి తొలగించారు. పురుషుల సింగిల్స్‌లో గ్వాటెమాలాకు చెందిన కెవిన్ కోర్డెన్‌ను ఓడించడం ద్వారా రియో ??ఒలింపిక్స్ 2024 కోసం భారత స్టార్ తన ప్రచారాన్ని ప్రారంభించాడు.



అయితే కోర్డెన్‌పై అతని విజయం తొలగించారు. దీని కారణంగా ఇప్పుడు లక్ష్యసేన్.. అదనపు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. గ్రూప్‌లో అదనపు మ్యాచ్‌లు ఆడే ఏకైక ఆటగాడిగా లక్ష్య సేన్ నిలిచాడు.

భారత స్టార్ లక్ష్యసేన్ తన ప్రారంభ మ్యాచ్‌లో 42 నిమిషాల్లో 21-8, 22-20 తేడాతో కోర్డెన్‌పై గెలిచాడు. తొలి గేమ్‌ను 14 నిమిషాల్లోనే గెలిచాడు. రెండో గేమ్‌లో కోర్డెన్ అతనికి గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, భారత యువ ఆటగాడు వరుసగా ఆరు పాయింట్లు సాధించి మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. కానీ, ఇప్పుడు అతని విజయానికి అర్థం లేదు. మోచేయి గాయం కారణంగా కార్డెన్ పారిస్ ఒలింపిక్స్ నుంచి తప్పుకున్నాడు. దీంతో లక్ష్యసేన్ విజయం రికార్డ్ నుంచి తొలగించారు.

నియమాలు ఏమిటి?

కోర్డెన్ ఒలింపిక్స్ నుంచి తప్పు కోవడంతో, లక్ష్య సేన్‌తో ఆడిన మ్యాచ్ ఫలితం కూడా తొలగించారు. అంటే కార్డన్‌పై లక్ష్యసేన విజయం పరిగణలోకి తీసుకోరు. బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (%దీఔఖీ%) ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. 'మోచేయి గాయం కారణంగా కార్డెన్ పారిస్ ఒలింపిక్స్ నుంచి వైదొలిగాడు. గ్రూప్ %బా%లో ఇండోనేషియాకు చెందిన జోనాథన్ క్రిస్టీ, బెల్జియంకు చెందిన జూలియన్ కరాగితో వారి మిగిలిన మ్యాచ్‌లు జరగవు. గ్రూప్ స్టేజ్ గేమ్‌ల కోసం %దీఔఖీ% సాధారణ పోటీ నిబంధనలకు అనుగుణంగా, గ్రూప్ %బా%లో ఆడిన లేదా ఇంకా ఆడాల్సిన అన్ని కార్డన్-సంబంధిత మ్యాచ్‌ల ఫలితాలు ఇప్పుడు అలాగే ఉండిపోయాయి.

అదనపు మ్యాచ్‌లు ఆడనున్న లక్ష్యసేన్..

కార్డన్ అవుట్‌తో, గ్రూప్ %బా%లో ముగ్గురు ఆటగాళ్ల సమూహంగా మారింది. ఇందులో జోనాథన్, కరాగి, లక్ష్య సేన్ ఉన్నారు. ఈ మార్పు వల్ల గ్రూప్‌లో మూడు మ్యాచ్‌లు ఆడిన ఏకైక ఆటగాడిగా లక్ష్యసేన్ మారనున్నాడు. నాకౌట్‌కు చేరుకోవడానికి జోనాథన్, కరాగి రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. సోమవారం జరిగే తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో కరాగి, జోనాథన్‌తో లక్ష్యసేన్ తలపడనున్నాడు.

# ఒలింపిక్స్ దుస్తులపై ఆగని రచ్చ.. చిరిగిపోతున్నాయంటూ గుత్తా జ్వాల సంచలన వ్యాఖ్యలు

పారిస్ వేదికగా ఒలింపిక్స్ క్రీడలు అట్టహాసంగా జరుగుతున్నాయి. భారత క్రీడాకారులు కూడా పతకాల కోసం శాయశక్తులా పోరాడుతున్నారు. ఆదివారం మహిళా షూటర్ మను భాకర్ కాంస్యంతో మెరవడంతో ఒలింపిక్స్ పతకాల పట్టికలో భారత్ ఖాతా తెరిచింది. అలాగే స్టార్ షట్లర్ పీవీ సింధు, హైదరాబాదీ బాక్సర్ నిఖత్ జరీన్ కూడా తొలి రౌండ్ మ్యాచుల్లో ఘన విజయాలు సాధించి తదుపరి రౌండ్ కు దూసుకెళ్లారు. ఆట సంగతి పక్కన పెడితే.. ఒలింపిక్స్ లో భారత క్రీడాకారుల దుస్తులపై రచ్చ కొనసాగుతోంది. ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో స్టార్ షట్లర్ పీవీ సింధు ధరించిన చీరపై ప్రముఖ రచయిత సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఇదే విషయంపై భారత మాజీ బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా కూడా స్పందించింది. దుస్తులు మరీ నాసిరకంగా ఉన్నాయంటూ సోషల్ మీడియా వేదికగా సంచలన పోస్ట్ పెట్టింది. 'ఒలింపిక్స్ లో టీమ్ ఇండియా దుస్తులు డిజైన్ చేసిన వారిపై భారీ అంచనాలు ఉండేవి. కానీ ఈసారి పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత బృందం కోసం తయారు చేసిన వస్త్రాలు చాలా నాసిరకంగా ఉన్నాయి. ఇవి క్రీడాభిమానులను చాలా నిరాశపరిచాయి. అమ్మాయిలందరికీ చీర కట్టుకోవడం రాకపోవచ్చు. డిజైనర్లు ఈ విషయాన్ని ఎలా ఆలోచించలేకపోయారు. రెడీ టు వేర్ శారీ తయారు




చేసి ఉంటే సులభమయ్యేది. భారత సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా చీరలపై ఎంబ్రాయిడరీ లేదా హ్యాండ్ పెయింట్ ద్వారా మన కళలను ప్రదర్శించడానికి డిజైనర్లకు అవకాశం ఉన్నా ఉపయోగించుకోలేదు. దుస్తులు మరీ తీసికట్టుగా ఉండడంతో చిరిగిపోతున్నాయి. ఇవి అసలు సౌకర్యంగా లేవు. ఇప్పటికైనా క్రీడాకారులకు ఇచ్చే దుస్తుల నాణ్యత విషయంలో దృష్టి సారించాలి'అని తన పోస్ట్ లో రాసుకొచ్చింది గుత్తా జ్వాల. కాగా ఈ ఒలింపిక్స్ దుస్తులను ప్రముఖ సెలబ్రిటీ డిజైనర్ తరుణ్ తహిలియానీ రూపొందించారు.

# 22 ఏళ్లకే ఒలింపిక్స్‌లో పతకం.. అందంలోనే కాదు, సంపాదనలోనూ తగ్గేదేలే..

భారత కుమార్తె మను భాకర్ పారిస్ ఒలింపిక్స్‌లో చరిత్ర సృష్టించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

ఒలింపిక్స్ చరిత్రలో షూటింగ్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళ మను నిలిచింది. ఫైనల్లో 221.7 పాయింట్లతో కాంస్యం సాధించింది. మను గురించి మాట్లాడితే, ఆమె చాలా తక్కువ వయసులోనే కోట్లాది అభిమానులను సంపాదించుకోవడంతో పాటు కోట్ల రూపాయలను కూడా సంపాదించింది. ప్రస్తుతం దేశంలో మను పేరు మార్మోగిపోతుంది.

2021 టోక్యో ఒలింపిక్స్‌లో మను పిస్టల్ పాడైన సంగతి తెలిసిందే. ఆమె 20 నిమిషాల పాటు గురిపెట్టలేకపోయింది. పిస్టల్ రిపేర్ చేసిన తర్వాత కూడా, మను కేవలం 14 షాట్లు మాత్రమే షూట్ చేయగలిగింది. దీంతో ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ కారణంగా మను చాలా బాధపడింది. కానీ ఆమె పూర్తి ఉత్సాహంతో తిరిగి వచ్చి పారిస్ ఒలింపిక్స్‌లో భారతదేశానికి పతకాన్ని అందించింది. పారిస్ ఒలింపిక్స్‌లో కొరియాకు చెందిన ఓహ్ యే జిన్ స్వర్ణం సాధించింది. 243.2 పాయింట్లు సాధించి ఒలింపిక్ రికార్డు సృష్టించింది. కొరియాకు చెందిన కిమ్ యెజీ రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆమె 241.3 పాయింట్లు సాధించింది.

12 ఏళ్ల కరువుకు స్వస్తి..

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్‌కు తొలి పతకాన్ని సాధించిపెట్టడం ద్వారా షూటింగ్‌లో 12 ఏళ్ల కరువును మను భాకర్ ముగించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల ఈవెంట్‌లో మను భాకర్ కాంస్య పతకాన్ని ప్రపంచవ్యాప్తంగా భారతదేశం గర్వించేలా చేసింది. మను వయసు కేవలం 22 ఏళ్లే.. అయినా తన ప్రతిభతో ప్రపంచంలోనే పేరు తెచ్చుకుంది.

22 ఏళ్లకే కోట్లకు చేరిన నెట్ వర్త్..



మను భాకర్ 2018లో అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు పతకం సాధించింది. ఇది మాత్రమే కాదు, మను %×రూఖీ% ప్రపంచ కప్‌తో పాటు, కామన్వెల్త్ గేమ్స్‌లో కూడా పతకాలు సాధించింది. మను 22 ఏళ్లకే కోటీశ్వరాలైంది.

మీడియా నివేదికల ప్రకారం, మను భాకర్ నికర విలువ, టోర్నమెంట్ల నుంచి వచ్చిన డబ్బు, ప్రైజ్ మనీ, ఎండార్స్‌మెంట్లు, స్పాన్సర్‌షిప్‌లతో కలిపి మొత్తం రూ.12 కోట్లు అందుకుంది. మను భారతదేశంలో షూటింగ్ పోస్టర్ గర్ల్‌గా మారింది. సోషల్ మీడియాలో ఆమె పాపులారిటీ గురించి మాట్లాడితే, ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో 2 లక్షల మంది, %శ% లో 1.5 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు.

హర్యానా ప్రభుత్వం సత్కారం..

కామన్వెల్త్ గేమ్స్‌లో పతకం సాధించిన మను భాకర్‌ను హర్యానా ప్రభుత్వం సత్కరించి రూ.2 కోట్లు అందజేసింది. టోర్నమెంట్లలో గెలుపొందిన వారికి ప్రభుత్వాలు ప్రైజ్ మనీ అందిస్తున్న సంగతి తెలిసిందే. %బా+ూ% మను భాకర్‌ను స్పాన్సర్ చేస్తుంది. ఇది మాత్రమే కాదు, మను శిక్షణ, ఆమె టోర్నమెంట్ శిక్షణ ఖర్చులను కూడా కంపెనీ భరిస్తుంది.

# లైవ్‌లో మహిళా క్రీడాకారులపై నోరు పారేసుకున్న కామెంటేటర్..

ఆదివారం 4x100m ఫ్రీస్టైల్ రిలేలో ఆస్ట్రేలియా స్వర్ణ పతకాన్ని సాధించింది. అయితే, ఈ మ్యాచ్ లైవ్‌లో ఓ వ్యాఖ్యత ఘోర తప్పిదం చేశాడు. దీంతో ఏకంగా ఒలింపిక్స్ కవరేజీ నుంచి తప్పించారు. ఆ వివరాలేంటో ఓసారి చూద్దాం.. యూరోస్పోర్ట్ వ్యాఖ్యాత బాబ్ బల్లార్డ్ సోమవారం (%బాజుబా%) 2024 పారిస్ ఒలింపిక్స్ లైవ్ కవరేజీ చేస్తున్నాడు. ఆస్ట్రేలియా రిలే జట్టు తమ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో బల్లార్డ్ మాట్లాడుతూ " ఓకే.. మహిళలు మీ పని పూర్తి చేశారు. మహిళలు ఎలా ఉంటారో తెలిసిందేగా.. మేకప్ వేసుకుంటూ, ఖాళీగా ఉంటారు' అంటూ చెప్పుకొచ్చాడు. దీంతో ఈ అనుచిత వ్యాఖ్యలు వైరల్ అయ్యాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈయన మాటలపై విమర్శలు గుప్పించారు. దీంతో యూరోస్పోర్ట్ వ్యాఖ్యాత బాబ్ బల్లార్డ్‌పై కీలక నిర్ణయం తీసుకునేలా చేశాయి. ఈ క్రమంలో ఒలింపిక్స్ కవరేజీ విధుల నుంచి తప్పించినట్లు యూరోస్పోర్ట్ పేర్కొంది. 4ఐ100 మీటర్ల ఫ్రీస్టైల్ రిలేలో ఆస్ట్రేలియా జట్టు 3:28.92



సమయంతో స్వర్ణం చేజిక్కించుకుంది. ఆస్ట్రేలియన్ జట్టు ఆ దేశ అభిమానులకు విజయవంతమైన రోజును అందించారు. ఈ విజయంతో ఈ ఈవెంట్‌లో ఆస్ట్రేలియా వరుసగా నాలుగో విజయం సాధించింది. అమెరికా, చైనాలు వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

# ఆదుకున్న కుశాల్ పెరీరా.. టీమిండియా లక్ష్యం?

పొట్టి సిరీస్‌లో బోణీ కొట్టిన భారత్ రెండో టీ20లో శ్రీలంకను స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసింది. లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్(3/26)) తిప్పేయడంతో ఆతిథ్య జట్టు 161 పరుగులకే పరిమితమైంది.

టాస్ ఓడిన లంకకు శుభారంభం లభించినా భారత బౌలర్లు వరస విరామాల్లో వికెట్లు తీసి ఒత్తిడి పెంచారు.

అయితే.. కుశాల్ పెరీర(53) హాఫ్ సెంచరీతో శ్రీలంకను ఆదుకున్నాడు. ఓపెనర్ పథుమ్ నిశాంక(32) మినహా మిగతావాళ్లు ఎవరూ రాణించలేదు. దాంతో, లంక 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 161 రన్స్ కొట్టింది. భారత బౌలర్లలో అక్షర్ పటేల్(2/30), అర్ష్‌దీప్ సింగ్(2/24)లు రాణించారు.

సొంతగడ్డపై తొలి టీ20లో ఓడిన శ్రీలంక రెండో మ్యాచ్‌లో పోరాడగలిగే స్కోర్ చేసింది. పవర్ ప్లేలోనే లంక ఓపెనర్ కుశాల్ మెండిస్(10)ను అర్ష్‌దీప్ సింగ్ పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత




పథుమ్ నిశాంక() జతగా కుశాల్ పెరీర(53) భాగస్వామ్యం నిర్మించాడు. ఈ జోడీని బిష్ణోయ్ విడదీయగా డేంజరస్ పెరీరా, కమిందు మెండిస్(26)లను హార్దిక్ పాండ్యా ఔట్ చేశాడు. ఆ తర్వాత రమేశ్ మెండిస్(12) ధాటిగా ఆడి లంక స్కోర్ 160 దాటించాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**